మేము "సూపర్ ఫోన్" ఇంటర్ కమ్: టెలిఫోన్లకు ఆంధ్రప్రదేశ్ డిస్ట్రిబ్యూటర్లమని తెలియజేయుటకు సంతసించుచున్నాము. మా నుండి 2 నుండి 16 లైన్లగల విభాగముల పెటు రెడీస్టాక్ నుండి దొరకును వివరాలకు
పద్మజా కమ్యూనియల్ కార్పొరేషన్
గవర్నర్ పేట, విజయవాడ-2
బ్రాంచీలు: గుంటూరు, నెల్లూరు, కర్నూలు, భీమవరం.

Regd. No. M. 1118

సంపుటం 49 సంచిక 321

ఆంధ్రపత్రిక

FOUNDER : DESOPHARAKA K. NAGESWARA RAO

కవిరాజ్ ఎన్.ఎన్.సేన్ వారి
సిద్ధమకరధ్వజ
శరీరములోని అశక్తతను అణగద్రొక్కి మెదడుకు, అవయవములకు ఉత్తేజాన్ని కలిగించును.
కవిరాజ్ ఎన్.ఎన్.సేన్ & కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్.
18/1, 19 లోయర్ చిట్పూర్ రోడ్, కలకత్తా-1.

బుధవారం 27-2-1963 ★★★ THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు 7 నయాపైసలు

నదీజలాల వివాదం పరిష్కారానికి పార్లమెంటు సభ్యుల సంఘం

ఆంధ్ర, మైసూరు, మహారాష్ట్రల తరఫున ఇద్దరిద్దరికి స్థానం

వారి నివేదికనుబట్టి తుది నిర్ణయం

(స్వకీయ విలేఖరి) బెంగుళూరు, ఫిబ్రవరి 26 :

కృష్ణా-గోదావరి నదీజలాల వివాదాన్ని పరిష్కరించడంలో కేంద్రప్రభుత్వానికి సహాయపడే నిమిత్తము ఒక్కొక్క రాష్ట్రంనుంచి ఇద్దరేసి పార్లమెంటుసభ్యుల చొప్పున ఆంధ్రప్రదేశ్, మైసూరు, మహారాష్ట్రల ప్రతినిధులతో ఒక సంప్రతింపులసంఘం నియమించబడవచ్చునని తెలుస్తోంది.

ఈ సంఘంవారు నదీజలాల సమస్యను పరిశీలిస్తారు. ఆ తరువాత నదీజలాల వివాదాన్ని విషయంలో మూడు రాష్ట్రాలకు ఆమోదయోగ్యమైన ఒక సూత్రంకోసం సంప్రతింపులు జరుపుతారు. అలాంటి సూత్రం ఏదైనా అమోదించబడితే, తమ నివేదికతో బాటు దానిని కేంద్రానికి పంపేనిమిత్తము ఆయా రాష్ట్రప్రభుత్వాలకు సమర్పిస్తారు.

నదీజలాల సమస్య పరిష్కార సందర్భంగా కేంద్రమంత్రులు ఇటీవల ఆంధ్రప్రదేశ్, మైసూరు, మహారాష్ట్రాల రాజధానీ నగరాలను సందర్శించి పోయారు. ఆ తరువాతే ఈ సంప్రతింపుల సంఘాలను ఏర్పాటు చేయదలచినట్లు తెలుస్తోంది.

శాసనసభవద్దకు స్వర్ణకారుల ప్రదర్శనం

హైదరాబాద్, ఫిబ్రవరి 26 : విశాల హైదరాబాద్‌లోని దాదాపు 5 వేల మంది పనివారికి ప్రాతినిధ్యము వహించేబంగారం, వెండి పనివారిసంఘం సికింద్రాబాద్, హైదరాబాద్ మండి శాసనసభవద్దకు 28 వ తేదీన ఊరేగింపు జరుపనున్నారు.



బ్రిటానియా విమానాల కొనుగోలుకు చైనా బేరం

లండన్‌లో పెకింగ్ ప్రతినిధివర్గం: బి. ఓ. ఏ. సి. ధృవీకరణం

లండన్, ఫిబ్రవరి 26 : తనవద్దనుండి 14 బ్రిటానియా విమానాలను కొనటానికి చైనా సంప్రతింపులు జరుపుతున్న విషయాన్ని నేడిచట బ్రిటిష్ విదేశీ విమానయాన సంస్థ (బి. ఓ. ఏ. సి.) నేడిచట ధృవపరిచింది.

చైనా ప్రభుత్వాధికారులు, వైమానికాధికారులతో కూడిన ఒక ప్రతినిధివర్గం ఈ నెల ప్రారంభంలో బ్రిటన్‌కు వచ్చి ప్రస్తుతం కేంబ్రిడ్జి సమీపంలోని మార్షల్ ఫీల్డ్‌లో వుంచబడిన ఈ విమానాలను విపులంగా పరీక్షించారని ఈవిమానాలన్నీ 7 విభక్రితం నాటివని సంస్థ ప్రతినిధిఒకరు తెల్పారు.

బ్రిటానియా 102 టర్బో ప్రాప్ ఎయిర్ లైనర్ పౌర విమానమని సంప్రతింపులు సఫలమైతే సంస్థ ఆ విమానాలను చైనాకు అమ్మేటందని బ్రిటిష్ వార్తాపత్రికలు వ్రాసినవిధంగా చైనా వైమానికశాఖ వాటిని సేనలను రవాణా చేయటానికి వినియోగించ దలిస్తే చైనీయులు వాటిని యుద్ధావసరాలకు తగిన విధంగా సర్దుబాట్లు చేసుకోవాల్సి వుంటుందని వారు చెప్పారు. ఈ విమానాల మొత్తం ఖరీదు సుమారు 3½ మిలియన్‌పౌన్లు స్టెర్లింగులని వారుతెల్పారు.

చైనా ప్రతినిధివర్గం బ్రిటన్ సందర్శించినట్టు తమకు వర్తమానం అందినట్టు నేడు భారతీయ అభిజ్ఞవర్గాలు వెల్లడి చేశాయి. కాని ఈ విమానాలకొనుగోలు వ్యవహారంగురించి ఇంతవరకు భారతప్రభుత్వం పీటీఐలకు ఎటువంటి విజ్ఞప్తిని పంపలేదు.

దురాక్రమణ జరిపినదేశాలే అట్టివారు తమకు చెందని భూభాగం హద్దులు నిర్ణయించ వీలులేదు. శాంతియుతంగాను, ప్రజాస్వామిక పద్ధతిలోను ఆర్థికవ్యవస్థను నిర్మించుకోవడానికి పోరాటం సాగిస్తున్న భారత్‌వట్ల ఈ రెండుదేశాలకు శత్రుభావం కలదనడానికి ఇది ఒకనిదర్శనం. ఆసియా—ఆఫ్రికా సమైక్యత స్వాతంత్ర్యాలను కాపాడడానికి భారత్ నిరంతరం కృషి చేస్తూవచ్చినందుకే శిక్షించాలని ఈ రెండూకలసి వస్తూగాం వస్తున్నవి. కాని షుటంలో పాశ్చాత్యకూటంలో చేరిన పాకిస్తాన్‌కూ-కమ్యూనిస్టుచైనాకు పొత్తు ఎలా కుదురుతుంది ?" అని ప్రశ్నించారు.

హిమాలయ రాజ్యసమాఖ్య

చైనా ప్రయత్నం

డార్జిలింగ్, ఫిబ్రవరి 25 : నేపాల్, సిక్కిం, భూటాన్, లడక్, నీఫాలతో ఒక హిమాలయ దేశాల సమాఖ్య నెలకొల్పటానికి చైనా ప్రయత్నించవచ్చునని ఈమధ్య ఒక 'విదేశీ రేడియో' ప్రకటించింది.

ఇది సిక్కిం, భూటాన్, నేపాల్‌లో కొంచెం సంచలనం కలిగించింది. అయితే అందుకు ఆధారమైనది అటువంటి సమాఖ్య ఏర్పడటం అసాధ్యమనే భావమేగాని, దానికి అనుకూలభావం కాదు.

చైనా ఇటువంటి ప్రయత్నం చేయవచ్చునని అనటం ఒక విదేశీ వ్రతికావిలేఖరి రెండేండ్ల క్రితం ఊహాగానంచేశాడు. సిక్కిం,భూటాన్, నేపాల్ ప్రజలకు అసలు ఇటువంటి అభిప్రాయం ఒకటి ఉన్నదనే తెలియనట్లు విదారించగా వెల్లడిఅయింది. చూచాయగా తెలిసిన కొద్దిమందికూడా ఎక్కడోవున్న లఢక్, మరెక్కడోవున్న మిగతా ప్రదేశాలమధ్య ఇట్టి సమాఖ్య ఆసంభవమనీ, అసలు లఢక్, నీఫా ప్రాంతాలు భారత్‌నుంచి విడివడతాయనేది అసంకోసటానికైనా వీలుకాని విషయమనీ భావిస్తున్నారు.

చేనేత వస్త్రాలపై ప్రత్యేక రిబేటు

మార్చి 1 నుండి పక్షం రోజులు అమలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25 : చేనేత వస్త్రాల నిల్వలు అమ్మకం కావటానికి భారతప్రభుత్వం మార్చి 1, 1963 నుండి 15 రోజులవరకు చిల్లర అమ్మకాలపై రూపాయికి 5 న. పైసా చొప్పున అమ్మకాలపై రూపాయికి 3 న. పైసా ప్రత్యేక అదనపురిబేటును యివ్వటానికి నిశ్చయించినట్టు ప్రకటన వెలువడింది.

చేనేత వస్త్రాల చిల్లర విక్రయంపై 5 న. పైసా చొప్పునఉన్న మామూలు రిబేటుకు ఇది అదనం.

ఆంధ్రప్రదేశ్ పట్ల కేంద్రం చిన్నచూపు

కాంగ్రెస్ శాసనసభ్యుల ఆందోళన: నీరా దుకాణాల వేలంపై తీవ్రవిమర్శ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, ఫిబ్రవరి 25 :

కేంద్ర ప్రభుత్వము నెలకొల్పే పెద్దపరిశ్రమల విషయంలోను, ప్రణాళికా కేటాయింపులలోను కేంద్రప్రభుత్వము ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని చిన్నచూపు చూస్తోందని, ఈ పరిస్థితి మారాలని ఇవాళ బడ్జెటుపై జరిగిన చర్చలో కాంగ్రెసుపక్ష సభ్యుడు శ్రీ భట్టం శ్రీరామమూర్తి మాట్లాడుతూ చెప్పారు.

శ్రీ శ్రీ రామమూర్తి తమ ప్రసంగములో ఇంకా ఇలా అన్నారు: "ప్రణాళికల నిర్వహణకు కేంద్ర ప్రభుత్వము రాష్ట్ర ప్రభుత్వాలకు చేసే కేటాయింపులలోను, కేంద్రము నెలకొల్పే పరిశ్రమలలోను కేంద్ర ప్రభుత్వము ఆంధ్రప్రదేశ్‌ను చిన్నచూపు చూస్తోందనే భయము, ఆందోళన ఆంధ్ర ప్రజాసీకములో కలుగుతున్నాయి. దీనికి నిదర్శనముగా ఇక్కడ స్థాపన గావలసివున్న భారీ విద్యుత్ పరికరాల కర్మాగారాన్ని మద్రాస్ రాష్ట్రానికి తరలించడానికి జరిగిన ప్రయత్నాన్నే చెప్పవచ్చు. ఆంధ్రప్రజల ఆందోళనవల్ల ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి సకాలములో ప్రధానమంత్రికి వ్రాసిన జాబువల్ల ఆ పరిస్థితి తొలగిపోయింది. 11 నీటినవరు వధకాలకు ఇంకా కేంద్రమునుండి అనుమతి రావలసి వున్నది. ప్రాంతీయ అసమానత్వాన్ని పరిశ్రమలో, వ్యవసాయంలో తొలగించడము తమ లక్ష్యమని కేంద్ర ప్రభుత్వము, ప్రణాళికా సంఘం చెపుతున్నవి. అటువంటప్పుడు పారిశ్రామికముగా వెనుకబడివున్న—ఆంధ్రప్రదేశ్‌లో కేంద్రము అధికముగా పరిశ్రమలు నెలకొల్పాలి. కేంద్రము 800 కోట్ల రూపాయల విలువగల పెట్టుబడి దేశమంతటిలో పెట్టగా అందు 14 కోట్లే ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడి పెట్టారు. ఆర్థికముగా అసమానత్వము పోవాలంటే ఈ పరిస్థితి మారాలి. ఇంకా అణు విద్యుత్ కేంద్రము, ఇతర పరిశ్రమలు నెలకొల్పే విషయంలో కేంద్రము ఆంధ్రను దృష్టిలో వుంచుకొని వ్యవహరించాలి.

'నాలుగుకోట్ల వరకు అదనముగా పన్నులు వేయవలసి వుంటుందని ఆర్థిక మంత్రి సూచించారు. అంతకుముందు వసూలు కావలసిన పన్నులకాయిలను విక్రయ్రగా వసూలుచేయడం అవసరము. ప్రభుత్వేతర సంస్థలనుంచే రు 4½ కోట్లదాకా పన్నులు వసూలుచేయవలసి వుంటుందని ఆర్థికమంత్రి అన్నారు. ఒకకోటి 39 లక్షలు అమ్మకాలపన్ను బకాయిలు రావాలని చెప్పారు. దేశరక్షణనిధికి చిన్నచిన్నవారే భక్తిలో యథాశక్తి విరాళాలు ఇస్తూవుంటే ఋణము వున్నవారి దగ్గరనుంచి గట్టిగా వసూలుచేయడానికి సంకోచించరాదు.

కేంద్రప్రభుత్వము ఈ రాష్ట్రాన్ని ఎల్లా చూస్తోందో, రాష్ట్రం మా విశాఖపట్నము జిల్లాను అల్లా చూస్తోంది. ఒక్క గంభీరం గెడ్డ రిజర్వాయరుతప్ప మాకు జరిగిన, చెప్పదగిన పనులులేవు. డెంకాడనకట్ట పనిచేశారుగాని అది వర్షానికి కొట్టుకొనిపోయింది. దాని మరమ్మత్తుసంగతి ఎక్కడా కనిపించదు. శారద, చంపావతి, తాండవ ప్రాజెక్టుల నిర్మాణము చేయాలి.'

ప్రభుత్వము ఉద్యోగులకు ప్రధాన నగరాలలో సరసధరల దుకాణాలు పెట్టడము, ధరలు పెరగకుండా నిరోధించడానికి యత్నించడము, దేశరక్షణకోసము పాటుపడేవారి కుటుంబాలకు బంజరుభూములు, వారిపిల్లలకు విద్యా సౌకర్యాలు కల్పించడము హర్షించదగింది. సబబుగావుంది. జబర్దస్తీతో దేశరక్షణనిధి వసూలు జరుగుతున్న దనడము శోచనీయము. ప్రజాప్రతినిధులు కూర్చుని మేము ఇంత ఇస్తామని కేటాయింపు చేసుకొని ఆహ్వానాలు చేసి ఘనంగా ఇటువంటిమాటలు చెప్పేవారిని గూర్చి అనుమానించే అవకాశమువుంది. స్వర్ణకారులకు సర్దనిదుంటణవల్ల వృత్తిపోయినది గనుక వారికి వేరే ప్రత్యామ్నాయవృత్తులు చూపించడము ధర్మము, న్యాయము !

పరిశ్రమలు, నీటిపారుదల మున్నగు విషయాలలో మన కేటాయింపులు తగ్గినవి. మన ఆదాయంలో అయిదవవంతు ఋణాల క్రింద, వడ్డీలక్రింద అయిపోతోంది. ఒక్క నాగార్జునసాగర్ క్రింద 1 కోటి 56 లక్షలు వడ్డీ చెల్లించవలసి వస్తోంది. మూడవ ప్రణాళికలో 320 కోట్లు కేటాయించుకోవలసింది రు305 కోట్లే పెట్టుకున్నాము. వృత్తిపెరిగే మార్గాలు అన్వేషించి కృషిచేయాలి. మనవనికే కేంద్రము విస్మరిస్తోంది నే నిమర్మకు ఆస్కారము లేకుండా చేయాలి.

శ్రీ యం. రామగోపాలరెడ్డి (యస్. డి. ఎఫ్) మన్నులు వసూలు చేయడమువరకు ఆర్థిక మంత్రి చూపిన చాకచక్యాన్ని ప్రశంసించి వుత్పత్తి పెంచడములో విఫలమైనందుకు విమర్శించారు.

'ఉపన్యాసాలవల్ల' ఉపదేశాలవల్ల వుత్పత్తి పెరగదు. రైతులదగ్గిర అదనపు భూమిశిస్తు ద్వారా రు 5½ కోట్లు వసూలు చేస్తున్నా వుత్పత్తి రు 25 కోట్లవరకు తగ్గింది. దీనికి కారణము రైతు అంత చెల్లించుకోలేక పోవడమే.

రాజమండ్రి పేపరుమిల్లు మొదట నామమాత్ర లాభాలు వచ్చి ఎందుకు నష్టములో పడిందో వివరణ చేయించడానికి ఒక సంస్థాన్ని వేయించాలి. తరువాత మద్య నిషేధము కాంగ్రెసు గూలనూత్రాలలో ఒకటి అది విఫలమగావడానికి కాంగ్రెసు సభ్యులే కారణమని అనవలసి వస్తుంది. 116 మంది మద్య నిషేధాన్ని రద్దుచేయమని విజ్ఞప్తి ఇచ్చారంటే వారందరిని ఒక నెలలోజరపాటు ఇది బడ్జెటు సమావేశము గనుక—ఒక నెల తరువాత అయినా ఒకనెలపాటు కాంగ్రెసులోంచి తప్పించాలి. ప్రభుత్వ పాడుపు విధానము విఫలమైంది. రివిన్యూబోర్డును రద్దుచేస్తే రు 50 లక్షలు ఆదా అవుతుంది. రైతులు అమ్మే ధాన్యంధర పడిపోయింది. వస్త్రుల ధరలు సూర్యమండలాన్ని అంటుతున్నాయి రైతులకు తక్కువ ధర ఇచ్చి హెచ్చుధరలకు వస్త్రులు అమ్మేవారిపై గట్టి చర్య తీసుకోవాలి.

శ్రీ ఉప్పు పల్లూరు (సి.డి.యల్.ఎఫ్): దేశరక్షణ వ్యవహారాల్లో కమ్యూనిస్టులను సంహారంగూల్లో లేకుండచేయడము బాగుండలేదని, వారు దేశభక్తిగల పౌరులుగా కృషిచేస్తున్నారని వారి నాయకులను వదిలిపెట్టడము అవసరమన్నారు.

1952 లో సూర్యాపేట ప్రాంతములో 94 మంది హరిజనులు ఇండ్లకోసము దరఖాస్తులుపెట్టగా ఇన్నాళ్లు అయినా 24 మాత్రమే మంజూరు అయినవని ఈ పద్ధతి మారాలని సూచించారు.

శ్రీ పేట బాపయ్య (కాంగ్రెసు) పదిలక్షల మిగులు బడ్జెట్‌లో చూపించినందుకు ఆర్థిక మంత్రిని అభినందించారు.

'భారీ విద్యుత్‌పరికరాల కర్మాగారం విషయంలో ప్రభుత్వము, ప్రజలు, ముఖ్యమంత్రి చూపిన పట్టుదల ప్రశంసనీయమైనది. 'నదీజలాల తగాదావిషయంలో మైసూరు మహారాష్ట్రీయులు వీనుంటున్నా, మద్రాస్‌వారు తమ నాటా తమకు కావాలంటున్నా 1951 వప్పందానికే కట్టుబడి శ్రీశైలం, నాగార్జునసాగర్. పోచంపాడు ప్రాజెక్టులు సాధించడానికి ముఖ్యమంత్రి కృషిచేస్తున్నారు. వారు తమ పట్టుదలను సడలించరని మనకు నమ్మకము వున్నది. వారు వెనుకంజ వేయకుండా పట్టుదలగా వుంటూ అవి రావాలని కోరుతున్నారు.

మూడవ ప్రణాళికలో 52 మైళ్ల దాకానే నాగార్జునసాగర్ ఎడమకాలవ వస్తున్నందున సందిగ్ధము, తిరువూరు ప్రాంత రైతులు అవసరాలదృష్ట్యా వారికి కొంత స్వయం కృషితో నీరు అందజేయ ఈ సంఘంవారు నదీజలాల సమస్యను పరిశీలిస్తారు. ఆ తరువాత నదీజలాల వివాదాన్ని విషయంలో మూడు రాష్ట్రాలకు ఆమోదయోగ్యమైన ఒక సూత్రంకోసం సంప్రతింపులు జరుపుతారు. అలాంటి సూత్రం ఏదైనా అమోదించబడితే, తమ నివేదికతో బాటు దానిని కేంద్రానికి పంపేనిమిత్తము ఆయా రాష్ట్రప్రభుత్వాలకు సమర్పిస్తారు.

నదీజలాల సమస్య పరిష్కార సందర్భంగా కేంద్రమంత్రులు ఇటీవల ఆంధ్రప్రదేశ్, మైసూరు, మహారాష్ట్రాల రాజధానీ నగరాలను సందర్శించి పోయారు. ఆ తరువాతే ఈ సంప్రతింపుల సంఘాలను ఏర్పాటు చేయదలచినట్లు తెలుస్తోంది.

కలకత్తా చర్చలను భగ్నం చేయడమే చైనా-పాకిస్తాన్ వప్పందం ఉద్దేశ్యం

తీవ్రంగా ఆలోచించాల్సిన విషయమని నెహ్రూ హెచ్చరిక: రక్షణ సంసిద్ధతలో అభివృద్ధి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25 : చైనా-పాకిస్తాన్ "సరిహద్దు ఒప్పందం" తీవ్రంగా పరిశీలించదగిన విషయమని ప్రధాని శ్రీ నెహ్రూ నేడు పార్లమెంటు సంప్రతింపుల సంఘం సమావేశంలో తెలియజేశారు.

పాకిస్తాన్ విదేశమంత్రి శ్రీ భుట్టో పెకింగ్ వెళ్లడం, సంతకాలు చేయడం, కలకత్తా చర్చలను ఉద్దేశపూర్వకంగా భగ్నం చేయడమే నన్నారు. చైనా-పాక్ సంబంధాలు, చైనాలో భారతీయ ఖైదీలు, మలయాసియా, మున్నగు వాటిగురించి సభ్యుల ప్రశ్నలకు శ్రీ నెహ్రూ ఇలా బదులుచెప్పారు.

"భారత్—నేపాల్ దేశాలమధ్య చెప్పదగిన తీవ్రమయిన తగాదా ఏమీలేదు. ఉభయదేశాల మధ్య సంబంధాలు దృఢతరం గావించడం ఒక్కటే సమస్య."

"ప్రపంచ శాంతిదళం, శాంతిసేన, రెండూ కలిసి నిర్వహించదలచిన శాంతి యాత్రపట్ల ప్రభుత్వానికి ప్రత్యేకమైన అభిప్రాయం అంటూ ఏమీలేదు. పెకింగ్ వెళ్లడానికి వారికి అడ్డుపడబోము."

"రక్షణ సంసిద్ధత విషయంలో దేశం కొంత అభివృద్ధి సాధించింది."

కాశ్మీరు సరిహద్దులు: పాకిస్తాన్‌కు హక్కులేదు

జమ్ము-కాశ్మీరు జాతీయమహాసభ కార్యదర్శి శ్రీ బక్షీ అబ్దుల్ రషీద్ నేడు శ్రీనగరులో ప్రసంగిస్తూ పాక్ ఆక్రమిత కాశ్మీరు హద్దులను నిర్ణయిస్తూ చైనాతో పాకిస్తాన్ వప్పందం చేసుకోవడం భారత సార్వభౌమత్వాన్ని లోపింపచ్చడమే గనుక సహించరానిదని చెప్పారు.

"కాశ్మీరులో చైనా పాకిస్తాన్లు రెండూ దురాక్రమణ జరిపినదేశాలే అట్టివారు తమకు చెందని భూభాగం హద్దులు నిర్ణయించ వీలులేదు. శాంతియుతంగాను, ప్రజాస్వామిక పద్ధతిలోను ఆర్థికవ్యవస్థను నిర్మించుకోవడానికి పోరాటం సాగిస్తున్న భారత్‌వట్ల ఈ రెండుదేశాలకు శత్రుభావం కలదనడానికి ఇది ఒకనిదర్శనం. ఆసియా—ఆఫ్రికా సమైక్యత స్వాతంత్ర్యాలను కాపాడడానికి భారత్ నిరంతరం కృషి చేస్తూవచ్చినందుకే శిక్షించాలని ఈ రెండూకలసి వస్తూగాం వస్తున్నవి. కాని షుటంలో పాశ్చాత్యకూటంలో చేరిన పాకిస్తాన్‌కూ-కమ్యూనిస్టుచైనాకు పొత్తు ఎలా కుదురుతుంది ?" అని ప్రశ్నించారు.

పట్టుదలగా పనిచేయండి జాతీయసామర్థ్యం వృద్ధిచేయండి

డీసెల్ ఇంజెన్లు

పశ్చిమజర్మనీ సహకారంతో నిర్మాణం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26 : ఎన్నూరులో వున్న ప్రభుత్వ డీసెల్ ఇంజన్ల కర్మాగారంలో రక్షణ అవసరాలకుగాను పశ్చిమజర్మనీ సహాయంతో త్వరలోనే ఆ ఇంజెన్లు నిర్మింపబడగలవని తెలుస్తున్నది.

ఈ ఇంజన్ల నిర్మాణానికి ప్రభుత్వ పశ్చిమ జర్మనీకంపెనీ "మాన్" సహాయం చేస్తున్నది.

ఈ కంపెనీ ఇంతవరకు భారత్‌కు 7 లక్షల హెచ్.పి. డీసెల్ ఇంజన్లు అమ్మింది. ఇందులో దాదాపు 3 లక్షలు భారత్ నౌకలలో అనుసంధానాయి.

ఈఇంజన్ల నిర్మాణంలో నౌకారక్షణశాఖ మరిమ్మత్తు కర్మాగారాలకు, డీసెల్ ఇంజన్ల విడిసామానుల ఉత్పత్తి కార్యక్రమాలకు ఈ సంస్థ సహాయం చేస్తున్నది. (నాఫెన్)

'రష్యా సహాయం వెల్లడి శ్రేయస్కరంకాదు'

లోక్‌సభలో రక్షణమంత్రి చవన్ ప్రకటన: 10 దేశాలు పంపిన సప్లయిల వివరాలు

(ఆంధ్రపత్రిక ప్రత్యేక విలేఖరి) న్యూఢిల్లీ, జనవరి 26

రక్షణమంత్రి శ్రీ వై. బి. చవన్ లోక్‌సభలో నిన్న రెండు ముఖ్యమైన ప్రకటనలు చేశారు. సోవియట్ యూనియన్, ఏ రకమైన సైనికసహాయం అందజేసేదీ వెల్లడిచేయటం, ప్రజాశ్రేయస్సుదృష్ట్యా ఉచితంకాదని ఆయన చెప్పారు.

1962 అక్టోబర్ 20 న రాష్ట్రపతి, అసాధారణ పరిస్థితి ప్రకటించిన తరువాత, 10 దేశాలు-ఆస్ట్రేలియా, కెనడా, ఫ్రాన్స్, ఇటలీ, న్యూజీలాండ్, రొడీషియా, యునైటెడ్ కింగ్‌డమ్, అమెరికా, రష్యా, పశ్చిమ జర్మనీ—భారతదేశానికి సైనిక సామగ్రి తదితర వస్తువులను సప్లయి చేసినట్లు శ్రీ హెచ్. వి. కామత్, (పి యస్ పి) తదితర సభ్యులు అడిగిన ప్రశ్నలకు రక్షణమంత్రి యిచ్చిన వివరాలు సమర్పించారు.

ఆస్ట్రేలియా—చిన్న చిన్న ఆయుధాలు, మందుగుండు సామగ్రిని వాయుదాల మీద చెల్లించే పద్ధతిలో సప్లయి చేసింది. ఇవి కాక కొన్నిరకాల ఉన్ని వస్త్రువులను ఉచితంగా యిచ్చింది.

కెనడా : కొన్నిరకాల విమానాలను, ఉన్నిదుస్తులను సరఫరా చేసింది. రవాణా ఖర్చులు మాత్రం మనము భరించవలసి ఉంటుంది.

ఫ్రాన్స్ : బోర్గాన్ ఒకరకం నివాసాలకు విడిభాగాలను ఉచితంగా యిచ్చింది. వాయిదా మీద చెల్లించే పద్ధతిలో ఆయుధాలు మందుగుండు సామగ్రి, హెలికాప్టర్లు, విమానాల విడిభాగాలు సప్లయిచేసింది.

ఇటలీ: నెయ్యిదుప్పట్లు ఉచితంగా పంపింది.

న్యూజిలాండ్ : వెన్న, కొవ్వు, 2 వేల ఉన్నిదుప్పట్లు ఉచితంగా సప్లయిచేసింది.

రొడీషియా : రాగి దిమ్మెలను వాయిదాల మీద తీర్చేపద్ధతిలో సరఫరా చేసింది.

బ్రిటన్, అమెరికాలు : ఆయుధాలు, మందుగుండు సామగ్రి, యింకా అసాధారణ పరిస్థితిని తట్టుకోటానికి అవసరమైన తదితర రకాల రక్షణ సామగ్రి, సప్లయిచేశాయి. బ్రిటన్ నుంచి వచ్చిన సప్లయిల ఉచితంగా లభించిన పద్ధతిమీద యివ్వబడ్డాయి అమెరికాతో ఆర్థిక సంబంధమైన ఏర్పాట్లు యింకా పరిష్కారం కాలేదు. అయినా అమెరికా పంపిసప్లయిలకు నిదేశ్రేయస్సుతో చెల్లించవలసిన అవసరం ఉండదు.

సోవియట్ యూనియన్ : వాయిదాల మీద చెల్లించే పద్ధతిలో హెలికాప్టర్లను సప్లయి చేసింది.

పశ్చిమజర్మనీ : శీతాకాలానికి పనికివచ్చే దుస్తులను ఉచితంగా పంపించింది.

ధూమపాన ఆచారం

విందులో ధూమపానం తగునా!



మర్యాదైన విందులయందు ధూమపానం తగనాడు నిషేధం కాదు. ప్రతిస్థానమందును సిగరెట్ గాని, బీడీదెపాత్రగాని వుంచబడిన యెడల మీరు నిరాటంకంగా ధూమపానం చేయవచ్చును. బీడీదెపాత్ర ఉంచబడనప్పుడును, సిగరెట్లు అందరికీ పంచబడనప్పుడును మీ స్వంత సిగరెట్ ముట్టించుకుంటుట మంచిమర్యాద.

ధూమపానమునకు బహూకరించుటకు మంచి ఆహ్లాదకరమైనవి

పనామా



ఇవి చివరి దమ్ములవరకూ మంచివి

ప్రత్యేక సంప్రదాయ కర్మలు
గోల్డ్ ఫ్లాకా కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్.
బొంబాయి-56.

భారతదేశమందు ఇట్టి పరిశ్రమల్లో గొప్ప జాతీయ సంస్థ

ఆంధ్ర పత్రిక శోభనాదు
పంచాంగములు
వెలువడుటకు సిద్ధముగ నున్నవి. మీ కాపీ నేడే మా ఏజెంటువద్ద రిజర్వు చేసుకొనండి.
మేనేజరు,
ఆంధ్ర పత్రిక.

రైల్వేసర్వీస్ కమిషన్ మద్రాసు.

ఎంప్లాయ్‌మెంటు నోటీసు

నెం. 1/63/3/16

దక్షిణ రైల్వేలోని ఈ క్రింది కేటగిరీలకు చెందిన ఉద్యోగములకు దరఖాస్తులు కోరబడుచున్నవి.

1. ప్రెయిసీ ఛార్జిమెన్ - 'బి' :— జీతము స్కేలు : రు. 250-380. అర్హత లైనవారికి హెచ్చు స్కేలు జీతము ప్రారంభించి విషయము ఆలోచింపబడును. (6 నెలల ప్రెయినింగు వుండును. ఈ కాలములో నెలకు రు. 250 స్టయిఫండు యివ్వబడును) ఖాళీ-1. వయస్సు : 1-3-63 తేదీనాటికి 30 యేండ్లలోపు అర్హులు: మెట్రిక్యులేషన్ లేక దానికి సమానమైన పరీక్షలో వ్యాన్సైమెకానికల్ ఇంజనీరింగ్ డిప్లొమా పాందియుండవలెను. డీసెల్ ఇంజనులు నిర్వహణ, మరమత్తులు, ఓవర్‌హోలు పనులుచేసే మెకానికల్ ఇంజనీరింగు వర్కుషాపులో అయిదు యేండ్ల అనుభవమున కల్గియుండుటా అందులో 3 యేండ్ల బాధ్యతగల పనులు నిర్వహించి వుండవలెను.

1. ఛార్జిమెన్ (మెయింటెనెన్సు) (పింటింగు ప్రెస్ - జీతము స్కేలు రు. 250-380. ఖాళీలు-1. (షెడ్యూల్డు కులములకు కేటాయింపబడినది). తగిన అర్హతలుగల షెడ్యూల్డు కులముల అభ్యర్థులు లభింపకున్నయెడల, యితర కులములకు చెందిన అభ్యర్థుల దరఖాస్తులు ఆలోచింపబడును వయస్సు: 1-3-63 తేదీ నాటికి 30 యేండ్లలోపు వుండవలెను. అర్హతలు: మెట్రిక్యులేషన్ లేక దానికి సమానమైన పరీక్షయు, మెకానికల్ ఇంజనీరింగులో డిప్లొమా పాందియుండవలెను. ఒక పెద్ద వర్కుషాపునందు యంత్రములు నిర్వహణలో కనీసము రెండు యేండ్ల అనుభవము వుండవలెను. ప్రింటింగు ప్రెస్ యంత్ర పరికరములు బిగించుటయందు నిర్వహించుటయందు అనుభవము వున్నయెడల మంచిది

షరా :— (i) ఇందుకు అవసరమయిన పరీక్షకు కూర్చునియుంటూ అందులో నెగ్గగల అభ్యర్థులు ఆ కేటగిరీలలోని ఉద్యోగములకు అర్హులైనయెడల అట్టివారుకూడా దరఖాస్తు చేయవచ్చును. అట్టి దరఖాస్తులను కమిషన్‌వారి నమ్మతిమీద తాత్కాలికముగా ఆలోచించబడును. పరీక్షలో నెగ్గిన రుజువుగా ఇంటర్వ్యూ జరుగు తేదీకి ముందుగా గాని లేక ఆ తేదీనగాని దఖలు చేసిన తరువాతనే వీరికి ఉద్యోగము యిచ్చే విషయం ఆలోచించబడును.

(ii) II కేటగిరికి షెడ్యూల్డు కులము అభ్యర్థుల్లో కోరబడిన అర్హతలు/లేక అనుభవముగలవారు లభింపకున్నయెడల కమిషనువారి నమ్మతిమీద, అట్టివారిలో ప్రత్యేక అర్హతలుంటూ పైవాటికి సరిపోగలరని తోచినవారికి సడలింపు చూపబడును.

2. ఖాళీల సంఖ్య తాత్కాలికమైనవి. ఇవి అవసరములనుబట్టి మారుచుండవచ్చును.

3. నిర్ణీతమైన వయోపరిమితి (a) షెడ్యూల్డు కులములు, షెడ్యూల్డు తెగల అభ్యర్థులకు మరియు ఇండియాలోని పూర్వపు ఫ్రెంచి స్థావరములయందు నివసించి ఫ్రెంచి భాషలో విద్య నేర్చుకొన్నవారికి వయోపరిమితి 5 యేండ్లవరకు సడలింపబడును. (b) రిజర్విస్టులకును మరియు సినిలైన పాకిస్థాన్ కాందిశీకులకున్ను మరియు స్వతంత్రులు కానట్టి జమ్మూ-కాశ్మీర్ ప్రాంతీయులకున్ను 40 యేండ్లవరకు; (c) యుద్ధములో పనిచేసిన అభ్యర్థులకు వారి యుద్ధకాలపు సర్వీసు మరియు అటుపైన చేసిన మిలిటరీ సర్వీసు వారి వయస్సు నుండి తగ్గించబడును. అట్టివారు యుద్ధంలో తాము పనిచేసిన సర్వీసులను రుజువుపరుచుచూ గజిటెడ్ ఆఫీసర్లు లేక మేజిస్ట్రేటువారిచే జారీచేయబడిన సర్టిఫికేట్లు పంపవలయును. (d) ఇండియా పౌరులుగా వుంటూ సిలోన్‌నుండి పంపబడి, సిలోన్‌లోని ఇండియా హైకమిషన్ వారివద్దపాందిన సర్టిఫికేటు దాఖలుపర్చినవారికి 3 యేండ్లున్ను, (e) అమలోనున్న అర్డర్లు ప్రకారము పనిచేయుచున్న III, IV తరగతి రైల్వే పనివారులకు వయోపరిమితి పైవిధముగా లేక మరి విధముగానైనా తగ్గింపునకు అర్హతగల అభ్యర్థులు దరఖాస్తుఫారమందలి మొదటి పేజీలో వయస్సు కెదురుగ తమ క్లెయిములను తప్పక తెల్పవలెను.) సడలింపు చూపబడును.

4. 1వ కేటగిరీకి ఎన్నుకోబడిన అభ్యర్థి విషయంలో వారికి శక్తికిమించిన సందర్భాలలో తప్ప వారు ప్రెయినింగునుండి విరమించుకోబడినవారు. శిక్షణానంతరం ఉద్యోగముకు ఎన్నుకోనబడినయెడల, రైల్వే అడ్మిన్‌స్ట్రేషను కోరినచో, రైల్వే అడ్మినిస్ట్రేషనులో వారు కనీసము 5 యేండ్లవరకు పనిచేయు అంగీకరించవలసియుండును. ఈ షరతులలో యే కొన్నింటిని గాని నెరవేర్చనిచో అతనికి శిక్షణ కాలములో యివ్వబడిన శిక్షణ ఖర్చులు వాపసు చేయుటకు జాయింటుగాను మరియు / విడిగా ఒక సెక్యూరిటీ వ్రాసి యివ్వవలెను.

5. పరీక్ష/ఇంటర్వ్యూలకై పిలువబడు అభ్యర్థులకు ఉచిత రైల్వే పాసు లివ్వబడును.

6. దరఖాస్తులను రైల్వే సర్వీసు కమిషన్ నిర్ణయించిన ఫారముమీదనే పంపవలెను. ఈ ఫారము యే రైల్వే సర్వీసు కమిషనుదైనా ఫరవాలేదు. ఇది ముఖ్యమైన రైల్వే స్టేషనులలో రు. 1/- చెల్లించి (షెడ్యూల్డు కులము/షెడ్యూల్డు తెగలవారు, కాందిశీకులు 25 న.పై. మాత్రం చెల్లించవలెను.) స్వయంగా పొందవచ్చును. మద్రాసులోని యీ కమిషన్ ఆఫీసులో దరఖాస్తు ఫారములు స్టాకు చేసి అమ్మబడవు. కావున అభ్యర్థులు ఫారములకై ఈకమిషన్‌ఆఫీసునకు వ్రాయకూడదు. విదేశములలో శిక్షణ పొందుచున్న అభ్యర్థులు తమ దరఖాస్తులను సాదా కాగితముపై పూర్తి వివరములను వ్రాసి, నిర్ణయించిన ఫీజు నెల్లించి దరఖాస్తు చేయవచ్చును.

7. అభ్యర్థులు తమ దరఖాస్తుతో (i) వంతకమునచేసిన పాస్‌పోర్టు సైజుగల ఒక అన్‌లుక్డ్ ఫోటోను తప్పక జతపరచవలెను. (ii) లోగడగల అనుభవము, ప్రస్తుత సర్వీసు తెలుపు స్టేటుమెంటు; (iii) 15 న.పై. స్టాంపు అంటించిన తమ స్వంత అడ్రసుగల ఒక కవరు తమ ఫలితములను తెలియపర్చుటకున్ను, (iv) స్టాంపు వేయని 9" × 4½" పొడవుగల స్వంత అడ్రసుగల మరొక కవరు (v) దరఖాస్తు ఫారములో కోరిన డాకుమెంట్లన్నియు జతపర్చి పంపవలెను. (హిందీ ప్రాంతపు అభ్యర్థులు రెండు కవర్లమీద తమ అడ్రసులు హిందీలోకూడా వ్రాయవచ్చును). దరఖాస్తు ఫారములో ఉంచబడిన ప్రింటెడ్ కార్డుమీద స్టాంపు అతికించ నవసరం లేదు మరియు దానిని భర్తీచేయనక్కరలేదు.

8. దరఖాస్తు ఫారములో అచ్చువేయబడియున్న ముఖ్యమైన సలహాల తొలగించుచూ, తాత్కాలికముగానగని లేక భాయముగానగని ప్రభుత్వోద్యోగములోనుండు అభ్యర్థులు, తమ దరఖాస్తులను తమ అధికార్లద్వారా పంపవలెను. తమ దరఖాస్తులు సకాలములో తమ అధికార్లద్వారా చేరుటకు వీలుగాదని తమకు తోచిన యెడల, వారు ఆ విషయమును కమిషన్‌వారికి తెలుపుచూ, తమ దరఖాస్తులను సరాసరి సకాలములో నిర్ణీతఫారములో పంపుచూ, తమ అధికార్లకు కూడా యీ విషయమును యెఱుకపర్చవలెను. వీరి దరఖాస్తులు తాత్కాలికముగా కమిషన్‌వారిచే అంగీకరింపబడును. అయినా అవసరమైనప్రాత పరీక్షలకు/ఇన్‌టర్వ్యూలకు, వీరు తమ అధికార్లద్వారా "నో అబ్జక్షన్" సర్టిఫికేటు హాజరుపర్చిన తర్వాతనే కూర్చోనివ్వబడుదురు.

9. దరఖాస్తు "సెక్రటరీ, రైల్వే సర్వీస్ కమిషన్, కెథెడ్రల్ రోడ్, మద్రాసు-6" వారికి 1963 మార్చి 16వ తేదీ సా॥ 5-30 గంటల్లోగా చేరేట్లు ఈ దరఖాస్తులు పంపవలెను.

10. అభ్యర్థులు ఈ సలహాలను మరియు అచ్చువేసిన దరఖాస్తు ఫారములను, జాగ్రత్తగా చదివి, దరఖాస్తులు భర్తీచేయవలెను. దరఖాస్తు (a) సక్రమంగా భర్తీచేయకున్నను (b) తప్పులూ, కొట్లూ, దిద్దులు, వగైరాలు వున్నను (c) వివిధ సిరాలతో భర్తీచేసినను (d) సలహాల ననుసరించి భర్తీచేయనినియు నిరాకరింపబడును. ఏవిధమైన కాన్వాసింగు చేసికొనినా అభ్యర్థి అనర్హుడు కాగలడు.

రైల్వేసర్వీస్ కమిషన్ మద్రాసు

ఎంప్లాయ్‌మెంటు నోటీసు

నెం 2/63/3/16

దక్షిణరైల్వేలోని ఈ క్రింది కేటగిరీలకు చెందిన ఉద్యోగములకు దరఖాస్తులు కోరబడుచున్నవి.

1. ప్రెయిసీ ఛార్జిమెన్ 'సి' జీతము స్కేలు రు. 205-280. తగుమైన అర్హతలు గలవారిని హెచ్చుజీతము స్కేలుతో నియమించే విషయము ఆలోచింపబడును. (శిక్షణ కాలము 6 నెలలు. ఈ కాలములో నెలకు రు. 205 స్టయిఫండు యివ్వబడును) ఖాళీలు 2 (షెడ్యూల్డు కులములకు 1 ఖాళీ కేటాయింపబడినది). వయస్సు: 30 యేండ్ల లోపు. అర్హతలు: మెట్రిక్యులేషన్ లేక దానికి సమానమైన పరీక్షయందు ఉత్తీర్ణులై, (ప్రూఫ్‌రీడింగ్ పనియందు ప్రాక్టికల్ అనుభవము కనీసము ఒకయేడాది కలిగియుండవలెను. (i) ప్రూఫ్ రీడింగులో ప్రావీణ్యసర్టిఫికేటు (ii) హోండ్‌కంపోజింగునందు అనుభవము వున్నవారిని ప్రత్యేకముగ గమనింపబడును.

షరా:— I, II, IV ల కేటగరీలకు షెడ్యూల్డు కులములు అభ్యర్థులలో కోరబడిన అర్హతలు/లేక అనుభవము గలవారు లభింపకున్నయెడల కమిషనువారి నమ్మతిమీద, అట్టివారిలో ప్రత్యేక అర్హతలుంటూ పైవాటికి సరిపోగలరని తోచినవారికి సడలింపు చూపబడును. ఈ కేటగరీలకు షెడ్యూల్డు కులము అభ్యర్థులు లభింపకున్న యెడల ఇతర తెగలకుచెందిన అభ్యర్థులు ఆలోచింపబడుదురు.

2. జూనియర్ రీడర్ జీతము స్కేలు రు. 110-180. ఖాళీలు 1. (షెడ్యూల్డు కులములకు కేటాయింపబడినది). వయస్సు: 18 మరియు 25 యేండ్లమధ్య అర్హతలు: మెట్రిక్యులేషన్ లేక దానికి సమానమైన పరీక్షయందు ఉత్తీర్ణులై, ప్రూఫ్‌రీడింగ్ పనియందు ప్రాక్టికల్ అనుభవము కనీసము ఒకయేడాది కలిగియుండవలెను. (i) ప్రూఫ్ రీడింగులో ప్రావీణ్యసర్టిఫికేటు (ii) హోండ్‌కంపోజింగునందు అనుభవము వున్నవారిని ప్రత్యేకముగ గమనింపబడును.

షరా:— I, II, IV ల కేటగరీలకు షెడ్యూల్డు కులములు అభ్యర్థులలో కోరబడిన అర్హతలు/లేక అనుభవము గలవారు లభింపకున్నయెడల కమిషనువారి నమ్మతిమీద, అట్టివారిలో ప్రత్యేక అర్హతలుంటూ పైవాటికి సరిపోగలరని తోచినవారికి సడలింపు చూపబడును. ఈ కేటగరీలకు షెడ్యూల్డు కులము అభ్యర్థులు లభింపకున్న యెడల ఇతర తెగలకుచెందిన అభ్యర్థులు ఆలోచింపబడుదురు.

3. జేఎంటీరీ అసిస్టెంటు: జీతము స్కేలు రు 110-200 ఖాళీలు: 2. వయస్సు: 20 మరియు 30 యేండ్ల మధ్య. అర్హతలు: కెమిస్ట్రీ, మెటలర్జీ లేక కెమికల్ టెక్నాలజీలో డిగ్రీ. గుర్తింపబడిన మెటలర్జికల్ లేబరేటరీలో అనుభవముగలవారికి ప్రత్యేకత చూపబడును ఇతర షరతులు: ఎన్నుకొన్నబడిన అభ్యర్థులు ఉద్యోగములో నియమింపబడుటకుముందు రు 100/- సెక్యూరిటీగా చెల్లించవలెను.

3. జేఎంటీరీ అసిస్టెంటు: జీతము స్కేలు రు 110-200 ఖాళీలు: 2. వయస్సు: 20 మరియు 30 యేండ్ల మధ్య. అర్హతలు: కెమిస్ట్రీ, మెటలర్జీ లేక కెమికల్ టెక్నాలజీలో డిగ్రీ. గుర్తింపబడిన మెటలర్జికల్ లేబరేటరీలో అనుభవముగలవారికి ప్రత్యేకత చూపబడును. ఇతర షరతులు: ఎన్నుకొన్నబడిన అభ్యర్థులు ఉద్యోగములో నియమింపబడుటకుముందు రు 100/- సెక్యూరిటీగా చెల్లించవలెను.

4. జూనియర్ రీడర్ జీతము స్కేలు రు. 110-180. ఖాళీలు 1. (షెడ్యూల్డు కులములకు కేటాయింపబడినది). వయస్సు: 18 మరియు 25 యేండ్ల మధ్య అర్హతలు: మెట్రిక్యులేషన్ లేక దానికి సమానమైన పరీక్షయందు ఉత్తీర్ణులై, ప్రూఫ్‌రీడింగ్ పనియందు ప్రాక్టికల్ అనుభవము కనీసము ఒకయేడాది కలిగియుండవలెను. (i) ప్రూఫ్ రీడింగులో ప్రావీణ్యసర్టిఫికేటు (ii) హోండ్‌కంపోజింగునందు అనుభవము వున్నవారిని ప్రత్యేకముగ గమనింపబడును.

షరా:— I, II, IV ల కేటగరీలకు షెడ్యూల్డు కులములు అభ్యర్థులలో కోరబడిన అర్హతలు/లేక అనుభవము గలవారు లభింపకున్నయెడల కమిషనువారి నమ్మతిమీద, అట్టివారిలో ప్రత్యేక అర్హతలుంటూ పైవాటికి సరిపోగలరని తోచినవారికి సడలింపు చూపబడును. ఈ కేటగరీలకు షెడ్యూల్డు కులము అభ్యర్థులు లభింపకున్న యెడల ఇతర తెగలకుచెందిన అభ్యర్థులు ఆలోచింపబడుదురు.

2. ఇందుకు అవసరమయిన పరీక్షకు కూర్చునియుంటూఅందులోనెగ్గలఅభ్యర్థులు ఉద్యోగములకు అర్హులైనయెడల అట్టివారు కూడా దరఖాస్తులు చేయవచ్చును. అట్టి దరఖాస్తులు కమిషన్ వారి నమ్మతిమీద తాత్కాలికముగా ఆలోచించబడును. పరీక్షలో నెగ్గిన రుజువుగా ఇంటర్వ్యూ జరుగు తేదీకి ముందుగా గాని లేక ఆ తేదీనగాని దఖలు చేసిన తరువాతనే వీరికి ఉద్యోగము యిచ్చే విషయం ఆలోచించబడును.

(ii) II కేటగరీకి షెడ్యూల్డు కులము అభ్యర్థుల్లో కోరబడిన అర్హతలు/లేక అనుభవముగలవారు లభింపకున్నయెడల కమిషనువారి నమ్మతిమీద, అట్టివారిలో ప్రత్యేక అర్హతలుంటూ పైవాటికి సరిపోగలరని తోచినవారికి సడలింపు చూపబడును.

2. ఖాళీల సంఖ్య తాత్కాలికమైనవి. ఇవి అవసరములనుబట్టి మారుచుండవచ్చును.

3. నిర్ణీతమైన వయోపరిమితి (a) షెడ్యూల్డు కులములు, షెడ్యూల్డు తెగల అభ్యర్థులకు మరియు ఇండియాలోని పూర్వపు ఫ్రెంచి స్థావరములయందు నివసించి ఫ్రెంచి భాషలో విద్య నేర్చుకొన్నవారికి వయోపరిమితి 5 యేండ్లవరకు సడలింపబడును. (b) రిజర్విస్టులకును మరియు సినిలైన పాకిస్థాన్ కాందిశీకులకున్ను మరియు స్వతంత్రులు కానట్టి జమ్మూ-కాశ్మీర్ ప్రాంతీయులకున్ను 40 యేండ్లవరకు; (c) యుద్ధములో పనిచేసిన అభ్యర్థులకు వారి యుద్ధకాలపు సర్వీసు మరియు అటుపైన చేసిన మిలిటరీ సర్వీసు వారి వయస్సు నుండి తగ్గించబడును. అట్టివారు యుద్ధంలో తాము పనిచేసిన సర్వీసులను రుజువుపరుచుచూ గజిటెడ్ ఆఫీసర్లు లేక మేజిస్ట్రేటువారిచే జారీచేయబడిన సర్టిఫికేట్లు పంపవలయును. (d) ఇండియా పౌరులుగా వుంటూ సిలోన్‌నుండి పంపబడి, సిలోన్‌లోని ఇండియా హైకమిషనర్ వారివద్దపాందిన సర్టిఫికేటు దాఖలుపర్చినవారికి 3 యేండ్లున్ను, (e) అమలోనున్న అర్డర్ల ప్రకారము పనిచేయుచున్న III, IV తరగతి రైల్వే పనివారులకు వయోపరిమితి పైవిధముగా లేక మరి విధముగానైనా తగ్గింపునకు అర్హతగల అభ్యర్థులు దరఖాస్తుఫారమందలి మొదటి పేజీలో వయస్సు కెదురుగ తమ క్లెయిములను తప్పక తెల్పవలెను.) సడలింపు చూపబడును.

4. 1వ కేటగరీకి ఎన్నుకోబడిన అభ్యర్థి విషయంలో వారికి శక్తికిమించిన సందర్భాలలో తప్ప వారు ప్రెయినింగునుండి విరమించుకోబడినవారు. శిక్షణానంతరం ఉద్యోగముకు ఎన్నుకోనబడినయెడల, రైల్వే అడ్మిన్‌స్ట్రేషను కోరినచో, రైల్వే అడ్మినిస్ట్రేషనులో వారు కనీసము 5 యేండ్లవరకు పనిచేయు అంగీకరించవలసియుండును. ఈ షరతులలో యే కొన్నింటిని గాని నెరవేర్చనిచో అతనికి శిక్షణ కాలములో యివ్వబడిన శిక్షణ ఖర్చులు వాపసు చేయుటకు జాయింటుగాను మరియు / విడిగా ఒక సెక్యూరిటీ వ్రాసి యివ్వవలెను.

5. పరీక్ష/ఇంటర్వ్యూలకై పిలువబడు అభ్యర్థులకు ఉచిత రైల్వే పాసు లివ్వబడును.

6. దరఖాస్తులను రైల్వే సర్వీసు కమిషన్ నిర్ణయించిన ఫారముమీదనే పంపవలెను. ఈ ఫారము యే రైల్వే సర్వీసు కమిషనుదైనా ఫరవాలేదు. ఇది ముఖ్యమైన రైల్వే స్టేషనులలో రు. 1/- చెల్లించి (షెడ్యూల్డు కులము/షెడ్యూల్డు తెగలవారు, కాందిశీకులు 25 న. పై. మాత్రం చెల్లించవలెను.) స్వయంగా పొందవచ్చును. మద్రాసులోని యీ కమిషన్ ఆఫీసులో దరఖాస్తు ఫారములు స్టాకు చేసి అమ్మబడవు. కావున అభ్యర్థులు ఫారములకై ఈకమిషన్‌ఆఫీసునకు వ్రాయకూడదు. విదేశములలో శిక్షణ పొందుచున్న అభ్యర్థులు తమ దరఖాస్తులను సాదా కాగితముపై పూర్తి వివరములను వ్రాసి, నిర్ణయించిన ఫీజు నెల్లించి దరఖాస్తు చేయవచ్చును.

7. అభ్యర్థులు తమ దరఖాస్తుతో (i) వంతకమునచేసిన పాస్‌పోర్టు సైజుగల ఒక అన్‌లుక్డ్ ఫోటోను తప్పక జతపరచవలెను. (ii) లోగడగల అనుభవము, ప్రస్తుత సర్వీసు తెలుపు స్టేటుమెంటు; (iii) 15 న.పై. స్టాంపు అంటించిన తమ స్వంత అడ్రసుగల ఒక కవరు తమ ఫలితములను తెలియపర్చుటకున్ను, (iv) స్టాంపు వేయని 9" × 4½" పొడవుగల స్వంత అడ్రసుగల మరొక కవరు (v) దరఖాస్తు ఫారములో కోరిన డాకుమెంట్లన్నియు జతపర్చి పంపవలెను. (హిందీ ప్రాంతపు అభ్యర్థులు రెండు కవర్లమీద తమ అడ్రసులు హిందీలోకూడా వ్రాయవచ్చును). దరఖాస్తు ఫారములో ఉంచబడిన ప్రింటెడ్ కార్డుమీద స్టాంపు అతికించ నవసరం లేదు మరియు దానిని భర్తీచేయనక్కరలేదు.

8. అభ్యర్థులు తమ దరఖాస్తుతో తమ వంతకముగల పాస్‌పోర్టు సైజు ఫోటో మరియు (ii) లోగడగల అనుభవము, ప్రస్తుతసర్వీసు తెలుపుస్టేటుమెంటు; (iii) 15 న. పై. స్టాంపు అంటించిన తమస్వంత అడ్రసు గల ఒక కవరుతమ ఫలితములను తెలియ పర్చుటకున్ను, (iv) అడ్మిషన్ కార్డు పంపుచేయ నిమిత్తము స్టాంపు వేయని 9" × 4" పరిమాణము గలస్వంత అడ్రసు గల మరొక కవరు (v) దరఖాస్తు ఫారములో కోరిన డాకుమెంట్లన్నియు జతపర్చి పంపవలెను. దరఖాస్తు ఫారములో ఉంచబడిన ప్రింటెడ్ కార్డుమీద స్టాంపుఅతికించ నవసరంలేదు మరియు దానిని భర్తీచేయ నక్కరలేదు. ఒకటి కంటే యెక్కువ కేటగరీలకు దరఖాస్తు చేయదలచినవారు ప్రతిపక్ష కేటగరీని పరుసక్రమంగా వేరువేరు దరఖాస్తు ఫారములలో తప్పక పంపవలయును.

9. దరఖాస్తుఫారములో అచ్చువేయబడియున్న ముఖ్యమైన సలహాల తొలగించుచూ, తాత్కాలికముగానగని లేక భాయముగానగని ప్రభుత్వోద్యోగములోనుండు అభ్యర్థులు తమ దరఖాస్తులను తమ అధికార్లద్వారా పంపవలెను. తమ దరఖాస్తులు సకాలములో తమ అధికార్లద్వారా చేరుటకు వీలుగాదని తోచినయెడల, వారి ఆ విషయమును కమిషన్‌వారికి తెలుపుచూ, తమ దరఖాస్తులను సరాసరి సకాలములో నిర్ణీతఫారములో పంపుచూ, తమ అధికార్లకు కూడా ఈ విషయమును యెఱుకపరచవలెను. వీరి దరఖాస్తులు తాత్కాలికముగా కమిషన్‌వారిచే అంగీకరింపబడును. అయినా అవసరమైన ప్రాతపరీక్షలకు/ఇన్‌టర్వ్యూలకు, వీరు తమ అధికార్లద్వారా "నో అబ్జక్షన్" సర్టిఫికేటు హాజరుపరిచిన తర్వాతనే కూర్చోనివ్వబడుదురు.

10. దరఖాస్తులు "సెక్రటరీ, రైల్వే సర్వీస్ కమిషన్, కెథెడ్రల్ రోడ్, మద్రాసు-6" వారికి 1963 మార్చి 16వ తేదీ సా॥ 5-30 గంటల్లోగా చేరేట్లు ఈ దరఖాస్తులు పంపవలెను.

11. అభ్యర్థులు ఈ సలహాలను మరియు అచ్చువేసిన దరఖాస్తు ఫారమును, జాగ్రత్తగా చదివి, దరఖాస్తు భర్తీచేయవలెను. దరఖాస్తు (a) సక్రమంగా భర్తీచేయకున్నను (b) తప్పులూ, కొట్లూ, దిద్దులు, వగైరాలు వున్నను (c) వివిధ సిరాలతో భర్తీచేసినను (d) సలహాల ననుసరించి భర్తీచేయనినియు నిరాకరింపబడును. ఏవిధమైన కాన్వాసింగు చేసికొనినా అభ్యర్థి అనర్హుడు కాగలడు.

క్రీడారంగం

రంజీ ట్రాఫీ:

క్వార్టర్ ఫైనల్సులో హైద్రాబాదు ఓటమి

184 పరుగులతో బెంగాల్ విజయం: ప్రతి ఇన్నింగ్స్‌లోను రాయ్ సెంచరీ

కలకత్తా, ఫిబ్రవరి 25: రంజీ ట్రాఫీ క్వార్టర్ ఫైనల్లో బెంగాల్ 184 పరుగులతో నేడు హైదరాబాద్‌ను ఓడించి సెమీఫైనల్‌లో ప్రవేశించింది. హైదరాబాద్ జట్టు, తమ రెండవ ఇన్నింగ్స్‌లో, మ్యాచి ముగియటానికి 12 నిముషాలుముందు 121 పరుగులకు 'ఆలవుట్' అయినారు.

మార్చి 2 న ఈడెన్‌గార్డెన్స్‌వద్ద బెంగాల్ బొంబాయిలమధ్య సెమీఫైనల్ పోటీ జరుగుతుంది.

నిన్న 42 పరుగులకే నాలుగు వికెట్లు నష్టపడ్డ బెంగాల్‌జట్టు నేడు చక్కగా వుంజుకోవటంలో పంకజ్ రాయ్ ప్రముఖపాత్ర నిర్వహించారు. ఇందులో ఆయన మేనల్లుడు అమర్ రాయ్ (44), కిగ్ (32) ఆయనకు బాగా తోడ్పడ్డారు.

మొదటి ఇన్నింగ్స్‌లో 25 పరుగులు మాత్రం అధిక్యతగల బెంగాల్, అభిరుకు రెండవ ఇన్నింగ్స్‌లో 200 పరుగులు చేసి 'ఆలవుట్' అయినారు. హైదరాబాద్, యీ మ్యాచి గెలవటానికి 135 నిమిషాల్లో 306 పరుగులు చేయవలసిన అసాధ్య పరిస్థితిని ఎదుర్కొనవలసి వచ్చింది. వారిలో యిద్దరు అబ్బాస్ ఆలీబేగ్, గిల్‌క్రిస్టులు బ్యాట్‌చేయక పోవటంవల్ల హైదరాబాద్ ఇన్నింగ్స్ 121కి ముగిసిపోవలసి వచ్చింది.

ఒక సందర్భంలో జనంలో కొందరు గ్రౌండ్ మీదికి రాళ్ళు విసిరారు. దీనిపై గిల్‌క్రిస్టు అటు వైపుగా రెండు రాళ్ళు విసిరినట్లు కనిపించింది. ఈ సంఘటన మూలంగా అయిదు నిమిషాలసేపు ఆట నిలిపివేయవలసి వచ్చింది.

స్కోరు వివరాలు :

బెంగాల్ (మొదటి ఇన్నింగ్స్) : 386

హైదరాబాద్ (మొదటి ఇన్నింగ్స్): 361.

బెంగాల్ : (రెండవ ఇన్నింగ్స్) పి. పి. పొద్దార్ 25, బి. చౌదరీ 6, కె. న్యాణ్ మిత్రా (రనవుట్) 5, పి. గోస్వామి 6, యస్. యస్. మిత్రా 17, పి. రాయ్ 118, అమర్‌రాయ్ 44, రాబిన్ వాటర్స్ (రనవుట్) 4; యల్ కింగ్ 32, డి. యస్. ముఖర్జీ 3, యస్. కుందూ (నాటవుట్) 4, ఎక్‌స్ట్రాలు 22 ; మొత్తం 280.

వికెట్లు నష్టమైనవరుసలు: 1-14, 2-29, 3-42, 4-42, 5-83, 6-182, 7-187, 8-248, 9-275.

బవులింగ్ : రామ్ గిల్ క్రిస్ 23-3 111-4, యస్. యల్. జైసింహ 16-5 5-47-2 కలీముల్‌హక్ 10-3-40-1, మహేంద్రకుమార్ 10-1-39-7, జైరాం 5-0-21-0.

హైదరాబాద్ (రెండవ ఇన్నింగ్స్) అబిదాలీ, లలిత్ మోహన్ రనవుట్ 1, వెంకటేష్ 9, మహేంద్రకుమార్ 41, (పేస్‌కుమార్ 0, జైరాం 2, కలీముల్‌హక్ 20, సబీర్ హుస్సేన్ 29, యల్. యల్. జైసింహ (నాటవుట్)8; ఎక్‌స్ట్రాలు 11; మొత్తం 121. బేగ్, గిల్‌క్రిస్టులు బ్యాట్‌చేయలేదు.

వికెట్లు నష్టమైనవరుసలు: 1-0, 2-13, 3-25, 4-25, 5-41, 6-68, 7-110, 8-121.

బౌలింగ్: కింగ్ 3-0-15-1; డి. యస్. ముఖర్జీ 10-1-3-23-4, చుసీనోస్వామి 7-2-22-1, యస్, కుందు 5-0-35-0; అంబర్ రాయ్ 1-0-15-1.

పెట్టికి హెవీవెయిట్ బిరుదు

కటక్, ఫిబ్రవరి 25: జాతీయ వెయిట్ లిఫ్టింగ్ చాంపియన్‌షిప్ పోటీలో సి. ఆర్. పెట్టి (రైల్వే) 370 కిలోగ్రాములు ఎత్తి తమ హెవీవెయిట్ బిరుదును దక్కించుకున్నారు. పెట్టి యీబిరుదును సంప్రదాయంగా 1958 లో సాధించివున్నారు.

రైల్వేజట్టు మొత్తం 66 పాయింటు సంపాదించి టీమ్ చాంపియన్‌షిప్‌ను గెలుకొన్నది. వీరు యీ చాంపియన్‌షిప్‌ను సాధించటం యిది ఏడవసారి. 46 పాయింట్లతో సర్వీసెస్‌జట్టు ద్వితీయస్థానాన్ని, 21 పాయింట్లతో పశ్చిమబెంగాల్ తృతీయస్థానాన్ని కైవసం చేసుకున్నాయి.

357.5 కిలోగ్రాములతో లైట్ హెవీవెయిట్ బిరుదును బోలనాథ్ గూయీ (రైల్వే) సాధించారు.

మిడిల్ హెవీవెయిట్ బిరుదును బల్‌బీర్ సింగ్ ఢిల్లీ దక్కించుకున్నారు. వీరు మొత్తం 347.5 కిలోగ్రాములు ఎత్తారు.

జాతీయ హాకీ

హైద్రాబాద్ జట్టు త్వరలో ఖరారు

హైదరాబాద్, ఫిబ్రవరి 25: సైనికులు మదరాస్‌లో ప్రారంభమవుతున్న జాతీయహాకీ చాంపియన్‌షిప్ పోటీలో పాల్గొనబోవు హైదరాబాద్ జట్టు త్వరలో ఖరారు అవుతుంది.

ఒలింపిక్స్ అటగాడు దేశముత్తు గోల్ కీపరుగా ఎన్నికయ్యే అవకాశం కనిపిస్తున్నది. ఫార్వర్డ్స్‌గా సత్యనారాయణ (జూనియర్) కుద్దూస్ (జూనియర్) మహమ్మద్ (జూనియర్) లక్ష్మీనారాయణ సుందర్‌రాజ్, వెంకట్యా కానిమియాలపేర్లు జాబితాలో ఉన్నట్టు భావిస్తున్నారు.

సంగ్రహ వార్తలు

ఈ సారి ఆంధ్రరాష్ట్ర ఎథ్లెటిక్ పోటీలు 1964 ఫిబ్రవరి తొలి వారంలో తొమ్మిదవ తేదీవరకు బెంగుళూరులో జరుగుతాయి.

చెన్నపురి ఆంధ్రమహాసభలో జరిగిన దక్షిణ భారత మండల స్కూలర్ చాంపియన్ షిప్ పోటీలలో ఆదివారంనాడు ఫైనల్సులో టి. పి. సెల్వరాజ్ (బెంగుళూరు) ఒలింపిక్ హాకీ స్టేడియంను (ఆంధ్ర మహాసభ) 5-1 గోలులతో ఓడించారు.

వెస్ట్‌ఎండ్ క్లబ్

మద్రాసు, ఫిబ్రవరి 26. షినాయ్ నగర్‌లోని వెస్ట్‌ఎండ్ క్లబ్‌లో స్త్రీల విభాగానికి రేపు సాయంత్రం 5-30 గంటలకు ప్రారంభోత్సవం జరుగుతుంది. ఆరోగ్యశాఖ మంత్రి శ్రీమతి జ్యోతి వెంకటాచలం అధ్యక్షత వహిస్తుంది.

మార్కెట్‌ధరలు

హైదరాబాద్ మార్కెట్

హైదరాబాద్, ఫిబ్రవరి 26: నేడు రంజాన్ పండుగ అయినందున హైదరాబాద్ మార్కెట్‌కు సెలవు.

మద్రాసు

మద్రాసు, ఫిబ్రవరి 26

వెండి ధరలు

వెండి 1 కిలోగ్రాం	రు 237.00
వెండి (చిల్లరధర) 10 గ్రా.	రు 2.40

చక్కెర

పారి 100 కి. గ్రాములు బస్తా రు.	119.00 టు 119.50

వేరుశెనగ నూనె

మద్రాసు గిడ్డంగివద్ద చిల్లరగా ఎక్స్‌ట్రా 3 యస్. యం. ఎ. రెడి రు.	162.50
326.80 కిలోగ్రాం:	
తిరువత్తూరు రు.	149.00
(80 కిలోగ్రాం)	
వేరుశనగకాయలు (మేలురకం వంట)	
వేసవివంట	63/68
(16.5 కిలోగ్రాం)	
క్వీలన్ యం. యస్.	రు. 54—50
ఆరోవ్	రు. 52—75
రాజ	రు. 52—75

న్యూయార్క్ పత్తిమార్కెట్

న్యూయార్క్, ఫిబ్రవరి 25 మార్చి వాయిదాధరలు ఈనెల ... పుష్కలి:

ప్రారంభం ధర	34.89
ముగింపు ధర	34 89

దామరభీమనపల్లి గంగమ్మ దేవాలయం

దామరభీమనపల్లి, ఫిబ్రవరి 26. నల్గొండజిల్లా దేవరకొండతాలూకా దామరభీమనపల్లి గంగ

కొలంబో రాజ్యాలచే కొత్త ప్రతిపాదన

తొలి సూచనను చైనా ఆమోదించకపోతే కాదోషం పట్టినట్లు ప్రకటించాలి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25 :

చైనా భారత సరిహద్దుల్లో యుద్ధవిరమణను స్థిరం చేయటానికి కొలంబో రాజ్యాలు సూచించిన ప్రతిపాదనలు ఏ ఘట్టంలో ఉన్నదీ, చైనాను చర్చావేదికకు రప్పించేందుకు గల అవకాశాన్ని వారింకా పరిశీలిస్తున్నదీ లేనిదీ తెలుసుకోటానికి భారత ప్రభుత్వం యీ రాజ్యాలతో ఉత్తరప్రత్యుత్తరాలు జరుపుతున్నట్లు తెలుస్తున్నది.

ఇదిలాఉండగా అవతల కొలంబోరాజ్యాలు పరస్పరం ఒకరు అభిప్రాయాలు ఒకరు తెలుసుకుంటున్నారనీ, ఒక వారంరోజుల్లో తమ తదుపరి ప్రతిపాదనను ప్రకటించ వచ్చునని భావిస్తున్నారు.

పరిస్థితిని మరొకసారి సమీక్షించేందుకు కొలంబోరాజ్యాలు మళ్లీ సమావేశం కావాలా? లేదా అనేది ఒక సమస్యగాఉంది, స్వయంగా యీ అంశంపై ఒక నిర్ణయానికి రావటం అంత కష్టమైన విషయంకాదు. కాని వారు తిరిగి సమావేశమయితే 'చేయవలసిం దేమిటి?' అనేదే పెద్దసమస్య. కొలంబో ప్రతిపాదనలను చైనా సూత్రప్రాయంగామాత్రం అంగీకరించగా భారతదేశం, మొత్తంగా ఆమోదించింది. పరిస్థితి యీ విధంగా ఉన్నప్పుడు ఉభయ పక్షాలమధ్య ఏ కీ భావానికి సావకాశం కనిపించటంలేదు.

తొలి ప్రతిపాదనలను ఆమోదించేందుకు ఒక పక్షంవారు నిరాకరించారని చెప్పి మరోరకమైన ప్రతిపాదనలను తయారుచేయబం కొలంబో రాజ్యాలకు సాధ్యంకాదు. కొలంబో రాజ్యాలవారు ఒకదాని తరువాత ఒకటి పరుగునా ప్రతిపాదనలు తయారుచేసుకుంటూ పోవటం, అవి తమకు వచ్చలేదనిచెప్పి, యీ ఉభయుల్లో ఎవరో ఒకరు వాటిని తిరస్కరిస్తూ కూర్చోవటం, యిదంతా శుద్ధ అసంగతమైన వ్యవహారంగా తయారవుతుంది. 'మా ప్రతిపాదనలను మొత్తంగా ఆమోదిస్తారా? లేదా?' అని చైనాకు విగ్గడీసి అడగటం ఒక్కటే కొలంబో రాజ్యాలకు మార్గం. అంతకంటె గత్యంతరంలేదు, చైనీయులు, దీనికి కాదంటే యీ ప్రతిపాదనలు యిక కాలదోషం పట్టినట్లు వారు ప్రకటించాలి.

భారత దృక్పథం యీవిధంగా ఉంది. ఈ ఉభయపక్షాల్లో తమతో ఎవరు పూర్తిగా సహకరించారు? ఎవరు సహకరించలేదు? ఈ విషయాన్ని కొలంబో రాజ్యాలవారు స్పష్టంగా చెప్పివేయాలి. దీనివల్ల మోషీ ఆసియా-ఫ్రికా సహోవళలో జరిగిన అవ్యాయాన్ని కొంతవరకు సవరించినట్లు అవుతుంది. చైనాది మూర్కపు పట్టుగా ప్రకటించటానికి కొలంబో రాజ్యాలవారు పూనుకుంటారని అనుకోటానికి ఆస్కారంలేదు.

చైనాకు సంబంధించినంతవరకు, కొలంబో వారు ఏమిచేస్తున్నదీ అడగాలని వారు తాపత్రయపడటం లేదు. కొలంబో రాజ్యాల సిఫార్సులేకుండా భారతదేశం పరారి తమతో చర్చలకు రావాలని వారి కోరిక. భారతదేశం తమతో మాట్లాడాలనుకుంటే, తన సైన్యాలు, సరిహద్దుపొడుగునా యిప్పుడున్న స్థానాలనుంచి ముందుకుసాగిపోవని కనీసం లోపాయకారిగానైనా ప్రకటించాలని చైనా భావిస్తున్నది.

విశ్వనాథ మధ్యాక్కరలు

సాహిత్య అకాడమీ బహుమతి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24: 1959-61 సంవత్సరాల మధ్య దేశంలో రచింపబడిన ఉత్తమశ్రేష్ఠ గ్రంథాలకు సాహిత్య అకాడెమీ బహుమతులు ప్రకటింపబడినాయి. ఇట్టి బహుమతులు లభించిన 8 గ్రంథాలలో శ్రీ విశ్వనాథ సత్యనారాయణ రచించిన "విశ్వనాథ మధ్యాక్కరలు" గూడా ఒకటి.

[విశ్వనాథ మధ్యాక్కరలు పేరిట ఈ గ్రంథాన్ని 'భారతి' మాసపత్రికా వరుసగా ప్రకటించివున్నది.]

ప్రధాని శ్రీ నెహ్రూ అధ్యక్షతను సాహిత్య అకాడెమీ కార్యవర్గం సమావేశమై ఈ నిర్ణయంచేసింది. వీరునిర్ణయించిన ఉత్తమరచనలు తలకు ఒక్కొక్కరికి 5 వేల రూపాయలు బహుమతి ఇస్తారు. ఈ 5 వేల రూపాయలు నందుగా గాక, రక్షణపత్రాల రూపంలో ఇస్తారు.

మార్చి 31 న జరిగే సన్మానసభలో ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ ఈ బహుమతులను ఆ రచయితలకు అందజేస్తారు.

సాహిత్య అకాడెమీ అవార్డులు లభించిన రచయితలు :

(1) ఆనంద శంకర్ రే-'ఉపనిషద్' యాత్రా గ్రంథం. బెంగాలీ.

(2) ప్రొఫెసర్ వి. ఆర్. త్రివేది - ఉపాయన్ గ్రంథ్ - గుజరాతీ సాహిత్య వ్యాసావళి.

(3) శ్రీ దేవుడు నరసింహశాస్త్రి-'సువర్ణతియ'-నవల-కన్నడం.

(4) శ్రీ పి. వై. దేశ్‌పాండే-'అనామికాచి చింతనికి'-తాత్విక గ్రంథం-మరాఠీ.

(5) శ్రీ బ్వంత్‌గార్గి-రంగ్‌మంచ్-భారత రూపనాలపై గ్రంథ-పంజాబీ.

(6) మి. పా. సోమసుందరం - 'అక్కరై చీమాయిల్' - యాత్రా గ్రంథం - తమిళం.

(7) శ్రీ విశ్వనాథ సత్యనారాయణ - విశ్వనాథ మధ్యాక్కరలు - కవిత్వం - తెలుగు.

(8) యూదే-ఆఖ్తరుల్ ఇమాం - ఉర్దూ కావ్యగుచ్ఛం.

దాల్మియా జైన్ కంపెనీల వ్యవహారంలో దోషులు

అటూర్నీ జనరల్ సలహాపై చర్యలు: కె. సి. రెడ్డి ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25: దాల్మియా-జైన్ కంపెనీల వ్యవహారంలో నివారణ జరిపి శ్రీ వివియన్‌బోస్ సంఘం దోషులుగా పేర్కొన్న వారిపై అటార్నీ జనరల్ సలహాను అనుసరించి తగిన చర్యలు నడిపింప బడగలదని రాజ్యసభలో వాణిజ్యమంత్రి శ్రీ కే. సి. రెడ్డి నేడు ప్రకటించారు.

ఈ నివేదికపై వచ్చిన ప్రశ్నలకు సమాధానం ఇస్తూ ఆయన ఇంకా ఇట్లా అన్నారు. సై నివేదికను పరిశీలించిన మీదట అందులోని ప్రత్యేక వస్తువులను గూర్చిన సాక్ష్యాన్ని ప్రభుత్వం పరిశీలించ జేస్తున్నది. ఆ పరిశీలన పూర్తియైన తర్వాత అటూర్నీ జనరల్ సలహా ప్రకారం ప్రభుత్వం నడుచుకుంటుంది. కంపెనీల చట్టం సవరణను గురించి ఆ సంఘం చేసిన సిఫార్సులను గూడా ప్రభుత్వం పరిశీలిస్తున్నది."

భూమి సంస్కరణలకోసం రాజ్యాంగం సవరణ

లోక్‌సభలో నందా వివరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25 : భూమి సంస్కరణల అమలుకోసం రాజ్యాంగంలో 31 వ అంశాన్ని వ్రణాళికాసంఘం సిఫార్సుమేరకు సవరించాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నదని ప్రణాళికలమంత్రి శ్రీ నందా నేడు లోక్‌సభలో ప్రకటించారు.

ఈ విషయంలో కేంద్రప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలతో సంప్రదించిందని గూడా ఆయన తెలియజేశారు.



బల్గేరియా విద్యామంత్రి శ్రీ గాంచోగనీవ్ ఈ నెల 18 వ తేదీన ఢిల్లీకి వచ్చినప్పుడు కేంద్రప్రభుత్వ సాంస్కృతిక వ్యవహారాలమంత్రి ప్రొఫెసర్ హుమయూన్ కబీర్ అయనకు పాలం విమానాశ్రయంలో స్వాగతం చెప్పారు.

ఆగ్నేయ ఆసియాకు చైనానుంచి ప్రమాదం

అమెరికా బాధ్యతపై సెనెట్ ప్రతినిధి వర్గం చే కాంగ్రెసుకు నివేదిక

వాషింగ్టన్, ఫిబ్రవరి 25 : ముప్పుందు చైనా ప్రాబల్య విపరీత ఎదుర్కొనడానికి ఆగ్నేయ ఆసియా రాజ్యాలు సంసిద్ధమైనందు లని, చైనా తన లక్ష్యసాధనకు సైనికబల ప్రయోగానికైనా వెనుకాడదని కూడా ఆ రాజ్యాలు గమనించాలని చైనా - భారత్ సంఘర్షణతో నువిదితమైనట్లు డెమొక్రాట్‌లు, రిపబ్లికనులుకల సెనెట్ ప్రతినిధివర్గం అమెరికా కాంగ్రెస్‌కు నిన్న అందజేసిన నివేదికలో పేర్కొన్నది.

సెనెట్‌లోని డెమొక్రాటిక్‌పార్టీ వాయకుడు మైక్‌మాన్స్‌ఫీల్డ్ ఈ ప్రతినిధివర్గం నాయకుడు అధ్యక్షుడు కెనెడి అభ్యర్థనపై వీరు క్రితం సంవత్సరం ఆగ్నేయ ఆసియా రాజ్యాలలో పర్యటించారు.

పశ్చిమయూరోపా నవసరాజ్యపాలకులు తరలిపోయినందువల్ల ఆగ్నేయ ఆసియాలోని కొన్ని చిన్నరాజ్యాలు కొన్ని యిబ్బందులకు గురి అవుతున్నవని, వారికొరత ఖరీరాలు పనిచూస్తున్నవని సెనెటర్‌లో అన్నారు. చైనాసామ్రాజ్యవాదం కొత్త రూపాలలో అవ్యక్త తంయిత్తే ప్రమాదంకలదని సూచించారు.

ఆగ్నేయ ఆసియాలో అమెరికాప్రాధాన్యాన్ని వివరించి, అమెరికా కనుక ఒక్కపాలంగా తరలిపోతే చైనానుంచి ప్రమాదం తీవ్రతరంకాగలదని వారు హెచ్చరించారు.

గుల్జారీలాల్ నివేదిక

త్వరలో కేంద్రం నిర్ణయాల ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25 : కృష్ణా-గోదావరి నదీజలాల తగాదాపై గుల్జారీలాల్ నివేదిక, ప్రభుత్వం చేసుకున్న నిర్ణయాలనుగురించి కొద్ది రోజుల్లో వెల్లడి చేస్తామని నేడు రాజ్యసభలో కేంద్ర నీటిపారుదల, విద్యుత్ శాఖల సహాయమంత్రి, శ్రీ ఓ. వి. అలగేశన్ ఒకరి ప్రశ్నకు సమాధానంగా వెల్లడిచేశారు.

ఇటీవల రాష్ట్రప్రభుత్వ ప్రతినిధులలో జరిపిన సంప్రతింపులను ఉదహరిస్తూ ఈ తగాదాను పరిష్కరించటానికి ప్రభుత్వం శాయశక్తులా ప్రయత్నిస్తున్నదని వారు తెల్పారు.

ఒక నది నీటిని ఆ నదీలోయలోనే వాడాలనే సూత్రాన్ని ప్రభుత్వం ఆమోదిస్తుందా అని ఒకరు ప్రశ్నించగా సమాధానంచెప్తూ శ్రీ అలగేశన్ పెక్కుసూత్రాలను, పెక్కువాదాలను ప్రభుత్వం పరిశీలిస్తున్నదని ఒక ప్రత్యేక సూత్రాన్ని ప్రభుత్వం ఆమోదిస్తుందో లేదో చెప్పలేమని దానిని కొంతభాగంవరకు ఆమోదిస్తే ఆమోదించవచ్చును లేకపోతే లేకపోవచ్చునని తెల్పారు.

రాష్ట్రప్రభుత్వాలమధ్య కొన్ని విషయాలలో అభిప్రాయభేదాలు వచ్చినప్పుడు కేంద్రప్రభుత్వం తప్పక తీర్పునివ్వవచ్చునని వారు మరొకప్రశ్నకు సమాధానంగా జవాబిచ్చారు.

వడ్డీ లేకుండా అమెరికానుంచి 24 కోట్ల డాలర్ల విడి ఋణం

ఒప్పందంపై సంతకాలు: 40 ఏళ్లలో తీర్మానానికి ఏర్పాట్లు

తృతీయ ప్రణాళికకు అవసరమైన సామాగ్రి కొనుగోలుకు విసులుబాట్లు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25 :

భారత తృతీయ ప్రణాళికా నిర్వహణకు అవసరమైన ప్రాజెక్టులకు సంబంధించిన దిగుమతులకుగాను అమెరికా భారత్‌కు 24 కోట్ల డాలర్ల (రు 114 కోట్లు) ఋణం యివ్వనున్నది. ఈ ఒప్పందంపై నేడు భారత్ తరఫున ఆర్థికమంత్రిత్వశాఖ కార్యదర్శి, శ్రీ ఎల్. కె. ఝా, అమెరికా తరఫున రాయబారి, ప్రొ. జాన్ కెనెత్ గాల్‌బ్రెయిత్ సంతకాలు చేశారు. ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీదేశాయ్ అధ్యక్షత వహించారు.

తృతీయ ప్రణాళిక రెండోసంవత్సరానికి భారత సహాయక్లబ్‌ద్వారా అమెరికా ఇవ్వదలచిన 43½ కోట్ల డాలర్ల ఋణంలో ఇదొక భాగం.

ఈ ఋణంతో దిగుమతి చేసుకోనున్న వస్తువులు: ఇనుముకాని ఖనిజాలు, ఉక్కు, రసాయనికవస్తువులు, ఎరువులు, గంధకం, రబ్బరు, డి. డి. టి. భూమిని త్రవ్వేపరికరాలు, యంత్రాలు, విడిభాగాలు మున్నగునవి.

అమెరికా అంతర్జాతీయాభివృద్ధి సంస్థ ద్వారా ఈ ఋణం యివ్వబడుతున్నది. ఈ ఋణంపై వడ్డీలేదు. 40 ఏళ్ళలో దీనిని తిరిగి చెల్లించుకోవచ్చును. మొదటి పదేళ్ళపాటు అప్పును తిరిగి చెల్లించనవసరంలేదు.

40 ఏళ్ళలో అప్పును పూర్తిగా చెల్లించకపోతే చెల్లించవలసియున్న మొత్తంపై ఏడాదికి ¾ శాతం పరవతి రుసుము ఇచ్చుకోవాలి.

అమెరికా భారత్‌కు ఇదివరలో ఎన్నడూ ఇంత పెద్దమొత్తంలో కేవలం డాలర్ల ఋణాన్ని యివ్వలేదు.

ఈ దిగుమతులవల్ల పూర్తిగా కొత్తప్రాజెక్టులను ఏర్పాటుచేయటం లాభదాయకాని ప్రాంతాలలో పారిశ్రామికోత్పత్తి శక్తిని విస్తరించగల యంత్రాలు లభిస్తాయి: భారత ఆర్థికాభివృద్ధికి దోహదమిస్తాయి.

ఈ ఋణం భారత పారిశ్రామికోత్పత్తిని పెంచి ఎగుమతులను ఎక్కువచేయటానికి సాయపడగలదని ప్రొ. గాల్‌బ్రెయిత్ అన్నారు.

శ్రీ మొరార్జీదేశాయ్ అమెరికా యిస్తున్న సహాయానికి కృతజ్ఞత తెల్పారు.

అమెరికా అంతర్జాతీయాభివృద్ధి సంస్థ అమెరికాసంస్థలతో అనుబంధంకల మూడు భారత వ్యాపారసంస్థలకు రు 60,35,000 ల మొత్తంలో మూడు ఋణాల నిస్తున్నట్లు ప్రకటించింది.

అంగోలాకు స్వయం నిర్ణయాధికారం

సూత్రప్రాయంగా అమెరికా అంగీకారం

వాషింగ్టన్, ఫిబ్రవరి 25, అంగోలాకు స్వయం నిర్ణయాధికారాన్ని అమెరికా సూత్రప్రాయంగా గుర్తిస్తున్నట్లు అమెరికా విదేశాంగశాఖ ఉప కార్యదర్శి శ్రీ యెన్నెస్ విలియమ్సు నేడు తెలియజేశారు. అయితే ఆ ప్రాంతం స్వాతంత్ర్యం కోసం బయటివారి ప్రమేయం పెట్టుకోడాన్ని అమెరికా సహించదు అన్నారు.

బ్రస్సెల్సులో అదౌలా

బ్రస్సెల్స్, ఫిబ్రవరి 25 : కాంగోప్రధాని శ్రీ అదౌలా నేడు బ్రస్సెల్సుకు వచ్చారు. కాంగోకు స్వాతంత్ర్యం ఇచ్చిన అనంతరం ఆ దేశం ప్రధాని బ్రస్సెల్సుకు రావడం ఇదే మొదలు.

ఏడాదిలో టర్బోజెట్ ఇంజన నిర్మాణం

రఘురామయ్య వెల్లడి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25 : బెంగుళూరులోని హిందూస్థాన్ విమాన ఫ్యాక్టరీలో తొలి ప్రోటోటైపు టర్బోజెట్ యంత్ర నిర్మాణం ఈఏడాది ఆఖరుకు పూర్తవుతుందని అనుకుంటున్నామని ఆ తర్వాత దానిని ప్రమోగించి పరీక్షించటం ప్రారంభమవుతుందని నేడు లోక్‌సభలో రక్షణోత్పత్తి మంత్రి, శ్రీ రఘురామయ్య వెల్లడిచేశారు.

పంచదార అమ్మకానికి లైసెన్సులు

బీహార్ ఉత్తర్వు

పాట్నా, ఫిబ్రవరి 24. 50 క్వింటాళ్ళకు మించిన పంచదారను అమ్ముతున్నా, నిల్వచేస్తున్నా, అట్టి వర్తకులు మార్చి 31 లోగా లైసెన్సులు పొందాలని బీహార్ ప్రభుత్వం శాసించింది.

అట్లా లైసెన్సులు పొందకుండా వ్యాపారం చేసేవారు 1955 అవసర చట్టంక్రింద శిక్షింపబడతారు.

దేశంలో అత్యవసర పరిస్థితి దృష్ట్యా ఈ ఉత్తర్వు జారీచేయబడింది.

స్వర్ణకారుల స్థితి

నిరుద్యోగులకు సహాయం చేసేదిలేదని మొరార్జీ

తాకట్టునగలవిషయంలో కొత్త వివరణ జారీచేయగలమని హామీ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25 :

స్వర్ణకార నిరుద్యోగులకు సహాయం చేయడం విషయమై వచ్చిన సూచనలను ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీదేశాయ్ నేడు తిరస్కరించారు.

"దేశంలో నిరుద్యోగులకు సహాయంచేయగల స్థితిలోనికి మనం ఇంకారాలేదు" అని గూడ ఆయన అన్నారు.

14 వన్నె బంగారంపరతను మార్చడానికి వీలులేదని, 'రాళిబొట్టు' విషయంలోగూడ అంతరాంచే ఎక్కువబంగారం పెట్టడానికి అనుమతించేదిలేదని గూడ ఆయన చెప్పారు.

"దేశంలో ఒకసంప్రదాయం పెరిగి, దానికి ఒకపారిత్యం అంటూ చేకూరినందువల్ల ఎన్నోనష్టాలను దేశం పొందవలసి వస్తున్నది. ఆర్థికంగా అనేకమైన దుష్పలితాలకులోనుకావలసి వస్తున్నది. అట్టి పనికిమాలిన ఆచారాలను రూపుమాపడానికే ఈ సువర్ణ నిదుంత్రణం అమలు జరగుతోంది." అన్నారు.

మంగళసూత్రం ఒకదానికి మంచిబంగారం ఎందుకు అనుమతించరాదు. అని శ్రీ బి. డి. ఖోబరగడే ప్రశ్నించగా "ఏదో ఒక్కనగకు మంచిబంగారాన్ని అనుమతించి, తక్కినవాటికి అనుమతించకపోవడం కష్టం. అట్లా ఒక్కనగకు మంచిబంగారం అనుమతించడం అంటే, వెలిరి పెర్గుడుతుంది. ఇక అందులోంచి ఎన్ని ఏనుగులైనా దూరవచ్చు" అని శ్రీ మొరార్జీ సమాధానం ఇచ్చారు.

మంగళసూత్రం యొక్క పవిత్రాన్ని అభినందించేయుండు శంకరాచార్యులవంటి మతాధిపుల అభిప్రాయం ఏమిటో తెలుసుకున్నారా? అని శ్రీ ఏ. పి. మణి ప్రశ్నించారు.

"ఆవని చేయాలని ఎక్కడాలేదు" అని శ్రీ మొరార్జీ సమాధానం ఇచ్చారు.

అంతకు ముందు ఒక్కరోజుకు సమాధానం ఇస్తూ ఆర్థికశాఖ ఉపమంత్రి శ్రీ బి. ఆర్. భగత్, "రాళిబొట్టు"ను 22 వన్నెబంగారంలో చెయ్యాలని ఎక్కడలేదని, మతంలోగాని ఇతరస్మృతులలోగాని అట్లా ఎక్కడ శాసింపబడలేదని విశదంచేశారు.

శ్రీ భగత్ ఇంకో ప్రశ్నకు ఇట్లా సమాధానంచెప్పారు: "సువర్ణ నియంత్రణంవల్ల స్వర్ణదారవృత్తిలో నిరుద్యోగులు ఎంతమాత్రంగా ఏర్పడుతుందో చెప్పడంకష్టం. 14 వన్నె బంగారంలో నగలుచేయడంకష్టం అని పొగుతున్నవారంగారంలో అతిశయోక్తులు అధికంగా వున్నాయి. అయితే ఈ నిబంధనవల్ల ఏర్పడ్డ కొన్నికష్టాలను తొలగించడానికి ప్రభుత్వం ఆలోచిస్తున్నది"

చేతులమీదవున్న నగలను పూర్తిచేయనీయడం లేదుటగదా అని ప్రశ్నించగా, ఆర్థికమంత్రి (శ్రీ మొరార్జీ ఇట్లు సమాధానం చెప్పారు. "పనిచేసేవాళ్ళదగ్గర అంటారా, అట్లా అసంపూర్తిగా మిగిలిన నగలుపుండవు. ఇక అమ్మకానికి వాటిని చెయించే వర్తకుల విషయంలో ఇది నిజంకావచ్చు ప్రభుత్వం ఆ విషయాన్నిగూర్చి ఆలోచిస్తున్నది"

ఒక్క 14 వన్నె బంగారంలోనే గాక, 10 వన్నె, 9 వన్నె బంగారంతోగూడా నగలు చేయవచ్చునని శ్రీ దేశాయ్ చెప్పారు.

వ్యాపారులదగ్గర తాకట్టు పెట్టుకున్న నగలను, అసలువారికి ఇవ్వ నక్కరలేదని కొన్ని రాష్ట్రాలా ఉత్తర్వులు జారీ అయినమాట నిజమేనా అని అడగ్గా, శ్రీ దేశాయ్, అట్లా జరుగుతున్నమాట నిజమేనన్నారు.

"అట్టి నగలను అసలువారికి అనుమతితో నిమిత్తం లేకుండా తిప్పి ఇచ్చివేయవచ్చునని వివరణను ప్రకటిస్తున్నాము" అని గూడ చెప్పారు.

శ్రీమణి : బంగారు కంట్రోలు బోర్డు అధ్యక్షునిమీద నిర్దేశ్యం అక్రమంగా వాడుకున్నట్లు ఆరోపణలు వున్నట్లు, ఆయన రాగి వ్యాపారంలో వున్న వారైనట్లు, అందువల్ల ఆయనకు ఈ 14 వన్నెబంగారం నిర్ణయంలో అంతకి వున్నట్లు విన్పిస్తున్నమాటలు నిజమా?

శ్రీ దేశాయ్ : సువర్ణ నియంత్రణ నిబంధనలు ప్రకటింపబడిన అనంతరం ఆయన రంగంలోకి వచ్చారు. ఏ శాసనాన్నిగాని, అతిక్రమించినట్లు అయినపై అరోపణలు లేవు ఆయన తాలూకు వ్యాపారసంస్థ మీదనో, ఆయన సోదరునిమీదనో అట్టి అరోపణలుకొన్ని వున్నాయి.

మైసూరు నగల దుకాణాలు బంద్

మైసూరు, ఫిబ్రవరి 24 : ఫిబ్రవరి 26 నుంచి మూడురోజులపాటు బంగారు నిదుంత్రణ నిబంధనలకు నిరసనగా ఆభరణ దుకాణాలు మూసివెయ్యడానికి మైసూరు నగల వ్యాపారులు నిశ్చయించుకున్నారు.

టిబెట్టులో అంతరిక్ష పరిశోధన కేంద్రం

చైనాచే స్థాపన

డార్జిలింగ్, ఫిబ్రవరి 24 : టిబెట్టులో చైనా ఈ మధ్యనే అంతరిక్ష పరిశోధన కేంద్రాన్ని నెలకొల్పినట్లు తెలియవస్తున్నది.

ఇక్కడ వారు రాకెట్లను తయారుచేయాలని ఆలోచిస్తున్నట్లు గూడా వార్తలు వస్తున్నాయి.

లాషాకు, చైనా ప్రధాన భాగానికి దారిలో ఈ కేంద్రం నిర్మింపబడినట్లు తెలుస్తున్నది.

ఉత్తర ఆర్కాట్‌లో బంగారం గనులు

మద్రాసు, ఫిబ్రవరి 25: ఉత్తర ఆర్కాట్‌లో బంగారం గనులున్నాయన్న వార్తలను పురస్కరించుకొని, వాటిని పరిశీలన చేయనవసిందిగా కోరుతూ ఆ అభివృద్ధి సంఘం తీర్మానించింది. రాష్ట్ర పరిశ్రమలశాఖ ఆ సిఫార్సులు 1963-64 లో తగిన శీలన జరుగుతుందని సభవారికి తెలియజేశారు.



సక్రమ పద్ధతిన, యంత్రాలపై పటుతరమైన మేలిరకం తాళాలు తయారుచేస్తున్న గోద్రెజ్ ఇప్పుడు మీ సైకిళ్ళను భద్రపరచుకొనడానికిగాను ప్రత్యేక రకమైన తాళం తయారు చేసింది.

గోద్రెజ్ పిన్-సిలిండర్ సైకిల్ తాళం
చిరకాలం మనగల నల్ల ఎనామెల్ పూత



CL 1/12-62 (28 cm x 2) TEL

ఫ్లాకరీ దీపాలంకరణలో దీపానికున్నంత ప్రాముఖ్యతా ఫిట్టింగుకూ వుంది



రేడియో కార్యక్రమాలు

శ్రీ లక్ష్మీకళ నంది ఫాల్గుణ శు. చవితి 1963 నంది ఫిబ్రవరి 27 బుధవారం ఉ. చవితి సా. 7 0; రేపటి వ 2 17; వర్జ్యం లేదు.

శు. పంచమి ఫిబ్రవరి 28 గురువారం గు. పంచమి సా. 4-8; అర్ధరాత్రి వ. 12-5; వర్జ్యం ఉ. 8 27 ల 9-54 మ; వర్జ్యం రా. 8-57 ల 10-26 మ.

ఆంధ్రపత్రిక

ఒరలేయివి యుసరించిన
సరవరి యుప్రియుమ తన మనంబునకు దా
నొరులుంకు నవి సేయకునికి
పరాయణము పరమధర్మపథము కెల్లన్.
(సుమతీశతకము)

శ్రీ శుభకృతు సం॥ ఫాల్గుణ శు. చవితి
బుధవారం

ఋణ సహాయం

తృతీయ ప్రణాళిక సభకాలు సాఫీగా అమలు జరిగేందుకు ఫలానా ప్రాజెక్టులంటూ ముడి పెట్టకుండా భారత దేశానికి కొత్తగా ఇవ్వనున్న 210 మిలియన్ డాలర్లు (రు.140కోట్లు) అప్పుగా ఇవ్వడానికి అంగీకరించడం అమెరికా ఔదార్యానికి, భారత ఆర్థిక ఇబ్బందులపట్ల ఆ దేశానికి గల సానుభూతికి మరో ప్రత్యక్ష నిదర్శనం.

ఇది వడ్డీ లేకుండా 40 వాయిదాలమీద చెల్లించుకునే వీలున్న ఋణం. మొదటి 10 సంవత్సరాల వరకూ ఏమీ చెల్లు వేయవలసిన అవసరం కూడా లేదు. పశ్చిమ యూరప్ దేశాలలో మార్షల్ ప్రణాళిక అమలు జరిపిన అనంతరం అమెరికా ఇంతవరకూ ఏ దేశానికి ఇంత భారీ మొత్తం వడ్డీ లేకుండా ఇవ్వలేదంటే ఇప్పుడు మనకిస్తున్న ఈ ఋణం ప్రాముఖ్యాన్ని అర్థం చేసుకోవచ్చు.

పంచవర్ష ప్రణాళికలు ప్రారంభమైనప్పటినుంచి భారత ఆర్థికాభివృద్ధికి ప్రపంచంలో అనేక దేశాలు తోడ్పడుతున్నాయి. కాని ఏదో ఒక ప్రయోజనాన్ని దృష్టిలో పెట్టుకునిగాని, లేదా ఫలానా ప్రాజెక్టు కట్టేందుకు ఇచ్చామన్న పేరుతోనేగాని, తామిచ్చే సహాయంకొన్ని పథకాలకు ముడి పెట్టి ఇస్తున్నా యేగాని మన ఇష్టం వచ్చిన పద్ధతిలో ఆర్థికాభివృద్ధి కార్యక్రమాలకు విని యోగించుకోగల అవకాశం కల్పించడం లేదు. ఇందువల్ల, భిలాయ్, రాంచిలాంటి కొన్ని పెద్ద ప్రాజక్టు లేర్పడినప్పటికీ మనం సంకల్పించుకున్న పరిశ్రమలకు యంత్ర సామాగ్రి, ముడిపదార్థాలు ఇంకా అవసరమైన ఇతర సామాగ్రి తెప్పించుకునే వీలు లేక మొత్తం ఆర్థికాభివృద్ధి కృషి ఇబ్బందిలో పడుతోంది. "యంత్ర సామాగ్రి, ముడిసరుకులు లేకుండా పోతే ఉత్పత్తి కుంటుపడుతుంది. ఈ క్లిష్టసమయంలో భారత దేశంలో పరిశ్రమలు మందకొడిగా సాగడం మంచిదికాదు" అని రాయబారి గాల్‌బ్రైత్ అన్నారంటే మనపరిస్థితి అమెరికాకు పూర్తిగా అవగాహన అయిందన్నమాట.

ఏవో కొన్ని ప్రాజెక్టులు తమ పేరుమీదగా నిర్మాణ మవుతుండాలన్నా మొత్తం దేశం సమగ్రంగా అభివృద్ధి చెందడం అవసరమని భావించడం బట్టి ప్రాజెక్టులకు ముడి పెట్టకుండా నిరుడు 220 మిలియన్ డాలర్లు ఇచ్చింది; ఇప్పుడు 240 మిలియన్ డాలర్లు, ఉదారమైన షరతులపై అమెరికా ఇస్తోంది. "ఇప్పుడిచ్చే ఈ డబ్బుతో కోయిన్ లాంటి రెండు ప్రాజెక్టులు నిర్మించ వచ్చని తెలుసు; అయినా దేశం స్వశక్తిపై అభివృద్ధిలోకి రావాలంటే ఎగుమతులు పెంపొందాలి; ఎగుమతులు పెరిగడానికి పరిశ్రమలు వృద్ధి కావాలి" అని గాల్‌బ్రైత్ అన్న మాటలను బట్టి అమెరికా సహాయం లక్ష్యమెలుగనంటికో గ్రహించవచ్చు. ఈ 15 ఏళ్లుగా భారత దేశానికి అమెరికా 2 వేల కోట్లకుపైగా సహాయం చేసిందంటే ఈ లక్ష్యంతోనే. తన సహాయానికి స్మారక చిహ్నాలకోసం ప్రయత్నించ లేదుగాబట్టి, కొద్ది ముక్తాలతోనే కొన్ని దేశాలకు లభించిన ఆడంబర ప్రచారం అమెరికాకు లభించలేదు. అయినా అమెరికా సహాయం విలువ ఎంత ప్రయోజనకరమైనదో అందరికీ తెలుసు. భారత దేశం సాధ్యమైనంత త్వరగా బలపడాలని, ఆసియాలో స్వేచ్ఛా ప్రజాస్వామ్యాల రక్షణకు పెట్టనికోటగా నిలవాలని అమెరికా ఆశయం. ఆర్థికంగా చేయూత ఇస్తున్నా, ఆయుధ సహాయంఇచ్చి తోడ్పడుతున్నా ఆ పరమార్థాన్ని సాధించాలనే గాని అంతకుమించి మరే స్వార్థమూ లేదు. ఇప్పుడిచ్చిన ఈ ఋణం ఆ కృషిలో భాగమే.

ఆర్థికమంత్రి శ్రీ దేశాయ్ అన్నట్లు, ఈ సమయంలో భారతప్రజలపట్ల అమెరికన్ల స్నేహసద్భావాలకు ఈరకమైన ఆర్థికసహాయంకన్నా గొప్ప నిదర్శనం మరోటి లేదు.

కాలేజీలలో జీతాలు

అఖిలభారత అధ్యాపక సంఘం తీర్మానం

కలకత్తా, ఫిబ్రవరి 25 : దేశంలో అన్ని విశ్వవిద్యాలయాలలోను, కాలేజీలలోను ఒకేవిధమైన స్కేలును ఏర్పాటుచేసి, అధ్యాపకులకు, అవిధంగా జీతాలు ఇచ్చేందుకు అఖిలభారత విశ్వవిద్యాలయ అధ్యాపకసంఘంవారు తీర్మానించారు.

కాలేజీలలోను, విశ్వవిద్యాలయాలలోను కొత్త కర్చుకు రు 400-900 స్కేలును ఏర్పాటు చెయ్యాలని వీరు సూచించారు.

ఇంకోతీర్మానంలో రాష్ట్రస్థాయిలోగూడ గ్రాంటుసంఘాలను నెలకొల్పాలని, దేశంలోంతటా విశ్వవిద్యాలయ, కళాశాల అధ్యాపకులకు ఒకేరీతిగా ఉద్యోగ నిబంధనలను అమలుపరచాలని వీరు కోరారు.

ప్రభుత్వ కళాశాలలకు, కాని కళాశాలలకు మధ్యవున్న తేడాలు తొలగిపోవాలని యింకో తీర్మానంచేశారు.

కాలేజీలలో విద్యార్థులసంఖ్యను తగినట్టుగా అధ్యాపకులసంఖ్య లేనందువల్ల, విద్యార్థులలో క్రమశిక్షణ లోపిస్తున్నదని, కాలేజ్ప్రతి 20 మంది విద్యార్థులకు ఒక అధ్యాపకుడు చొప్పున వుండేవిధంగా ఈ సభవారు కోరారు.

ఎన్నికల ప్రణాళిక వాగ్దానాల అమలు

సభ్యులతో విడివిడిగా సంజీవయ్య చర్చలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25 : నిరుడు ఎన్నికల ప్రణాళికలో కాంగ్రెసుపార్టీ ప్రజలకిచ్చిన హామీలు, వాగ్దానాలు అమలు చేయడానికి అవసరమయిన చర్యలగురించి చర్చించేందుకు పార్లమెంటు కాంగ్రెసు సభ్యులతో వెయ్యి సమావేశాలను కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ సంజీవయ్య ఏర్పాటు చేస్తున్నారు. ఇవి ఈ నెల 27 న ప్రారంభమవుతాయి. మొదట అస్సాం, బెంగాల్, సభ్యులతో చర్చ జరుగుతుంది.

కార్మికులప్రావిడెంట్ ఫండ్ వడ్డీ రేటు

బొంబాయి, ఫిబ్రవరి 25 : కార్మికుల ప్రావిడెంటు ఫండ్ సభకం సభ్యులు 1963-54 సంవత్సరానికి వారి డిపాజిట్లపై వడ్డీ రు అరేళ్లలోపలి 3½ శాతం చొప్పునగాను 4 శాతం చొప్పున యివ్వాలని ఫండ్ ధర్మకర్తల కేంద్రబోర్డు నేడిచట సమావేశమై నప్పుడు సిఫార్సు చేసింది. బోర్డు అధ్యక్షుడు కార్మిక ఉద్యోగశాఖ మంత్రిత్వశాఖ సంయుక్త కార్యదర్శి, శ్రీ ఎన్. ఎన్. ఘటర్జీ సమావేశానికి అధ్యక్షత వహించారు.

"రక్షణబాధ్యతను ఇతర దేశాల మీద పెట్టాలనడం హాస్యాస్పదం"

రాజ్యసభలో ప్రధాని స్పష్టీకరణ : రాష్ట్రపతి ప్రసంగంపట్ల ధన్యవాదతీర్మానానికి సభ ఆమోదం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25 :

'విదేశవిధానమూ ఈనాడు చైనా శత్రుత్వానికి మన దేశం ప్రధాన లక్ష్యం అయింది. ఈ సవాల్‌ను మనం నిర్లక్ష్యం చేయజాలము, చేయబోము. దీనిని ఎదుర్కొనటంద్వారా మనం మన కర్తవ్యాన్నే గాక, యావత్ప్రపంచంపట్లా మనకుగల బాధ్యతనుకూడా నిర్వర్తించినవారంఅవుతాము.' అని ప్రధాని నెహ్రూ నేడు రాజ్యసభలో ఉద్ఘాటించారు.

పార్లమెంటు సమిష్టి సమావేశంలో రాష్ట్రపతిచేసిన ప్రసంగంపైన రాజ్యసభ జరిపిన చర్చకు సమాధానమిస్తూ ప్రధాని చైనా వల్ల వచ్చిన ఆపదనుగురించి ఎదుర్కొనే ధైర్యంతో ఇంతవరకూ మన సంకల్పాలను అనుసరిస్తూ వచ్చిన విధానాలు నిర్దిష్టమైనవి, అత్యంతరక్షణకు పూర్తిగా అమ్మకాలపై ఆధారపడినా, ఆత్మగౌరవం కోల్పోయి, అధోగతిపాలయి పోతామని హెచ్చరించారు.

ప్రధాని గంటంబావుసేపు వివిధ విషయాలకు జవాబిస్తూ చేసిన ప్రసంగానంతరం సభ రాష్ట్రపతికి ధన్యవాదాలు తెలిపే తీర్మానాన్ని హర్షధ్వానాలతో ఆమోదించింది. అంతకు ముందు ప్రతిపక్షాల నాయకులు అడిగిన 120 ప్రశ్నలకు సవరణలను సభ తిరస్కరించింది. వీటిలో చాలభాగం కమ్యూనిస్టు పార్టీకి చెందిన శ్రీ భూపేష్ గుప్త అడిగినవే.

ప్రధానమంత్రి ఇంటా బయటా ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు పునర్నిర్వచిస్తూ ఇట్లా అన్నారు : మనదేశరక్షణకు మనం మన బలంపైనే ఆధారపడాలి. మిత్రరాజ్యాలు చేసే సకలసహాయం స్వీకరిస్తూనే వుంటాం. అంతేగాని పైనికి ఒడంబడికలో చేరటంగానీ, మన రక్షణ బాధ్యతను మరొకరిపై పెట్టటంగానీ యోచిస్తూతాలాకే విడుదం. ఆలోచిస్తే అత్యంతగౌరవాన్ని కోల్పోతాము. ప్రపంచంలోని విమానాలన్నీకూడా ప్రజల వ్యక్తి సంకల్పానికి దీటురావు.

మనకు సహాయం చేస్తున్న దేశాలలో ఏదీ కూడా ఏర్పాటుకూటమిలోనూ చేరరాదన్న మన విధానాన్ని మనం విడనాడాలనిగానీ, మన రక్షణ బాధ్యతను పూర్తిగా తాము వహించాలనిగానీ భావించలేదు.

మన దేశరక్షణకు మనం చేసుకొనే ప్రయత్నానికి కొందరు ప్రతిపాదనలు ఏమీ అడ్డం రావు. వాటిని చైనా అంగీకరిస్తుందా, లేదా అన్నది మనకు అనవసరం. మిత్రరాజ్యాలనుంచి ఎంత సహాయం లభించగలదో అంతా స్వీకరించి మన రక్షణను బలపర్చుకొంటూ వుండాలనే మన సంకల్పం.

చైనా ముప్పును ప్రభుత్వం ఏనాడూ నిర్లక్ష్యం చేయలేదు. పన్నెండు పదమూడేళ్లక్రితం చైనావారు టిబెట్టులోకి వచ్చినరోజునే మన దేశానికి రాగల కొన్ని ప్రమాదాన్ని ప్రభుత్వం గుర్తించింది. అయితే, చైనా ఇంత త్వరలో మన దేశంపై ముట్టడికి దిగుతుందని భావించలేదు.

చైనాలో మనం స్నేహంగా వున్నప్పుడు 'హిందీ చీనీ భాయ్ భాయ్' అంటూ ప్రచారంలోకి వచ్చిన నినాదాన్ని కొందరు అపహసించారు. ఆ వైఖరిని నేను తీవ్రంగా నిరసిస్తున్నాను. ఇతరదేశాల విధానాలు ఏవైనప్పటికీ వాటిలో స్నేహంకోసం ప్రయత్నించటంలో తప్పేమీలేదు. అట్లా ప్రయత్నించటం చాలా అవసరం. అది ఎప్పుడూ కూడా మంచిపనే.

చైనాలో గడచిన పదేండ్లలో జరిగిన సంఘటనల ప్రభావం మనదేశంమీదనే కాదు, యావత్ప్రపంచంమీదా వుంటుంది. ఆ విషయం ప్రపంచమంతా గ్రహించింది.

చైనా విశాలమైన దేశం అవటంవల్లగానీ, అక్కడి జనాభా విస్తారం అవటంవల్లగానీ సచ్చింది కాదని. ఆదేశం అనుసరిస్తున్న సంకుచితధోరణివల్ల అది దూపొందించినట్టి కమ్యూనిజంవల్ల వచ్చింది. ఆదిలో ఆదేశం అమెరికాపై దుమ్మెత్తి పోయటంలో ప్రారంభించింది. ఇప్పుడు ఇతరదేశాలపైకి, ముఖ్యంగా మనదేశంపైకి దానిదృష్టి మరలింది. సోవియట్ యూనియన్‌పైదా, తనతో ఏకీభవించిన ఇతర దేశాలపైదా కూడా శత్రుభావం చూపుతున్నది. ఈ రీత్యా చైనా మనకేకాదు, ఆసియా ఆఫ్రికాలలోనూ, ప్రపంచంలో ఇతరత్రానూ గల దేశాలకు కూడా ఒక పెద్ద ముప్పుగా పరిణమించింది. వారి శత్రుత్వానికి మనదేశం ప్రధాన లక్ష్యం అయింది. ఈ సవాల్‌ను మనం స్వీకరించి తీరుతాము, చేయబోము. ఈ సమయంలో మనయెడలనే కాక, ఆసియా ఖండం, అఖిల ప్రపంచంపట్లా కూడా నిర్వర్తించవలసిన కర్తవ్యభారం మనపైనవుంది ఈ సవాల్‌ను ఎదుర్కొనటం అంటే మన సంకల్పాలలో మనయెడలనే కాక, ఆసియా ఖండంలో మరియెడలనే కాక, ఆఫ్రికా ఖండంలోనూ, ఇతర ప్రదేశాలలోనూ ఆ విధానాలను నిర్దేశిస్తే ఆ దేశానికి లొంగి పోయామనటానికి అంతకంటే నిదర్శనం ఏమీ అక్కర్లేదు. మనం చైనాను ఎదుర్కొనేది మనం ఎన్నిసార్లు ఎదుర్కొనే ప్రయత్నంతో ఇంతవరకూ మన సంకల్పాలను అనుసరిస్తూ వచ్చిన విధానాలను నిర్దేశించినా, అత్యంతరక్షణకు పూర్తిగా అమ్మకాలపై ఆధారపడినా, ఆత్మగౌరవం కోల్పోయి, అధోగతిపాలయి పోతామని హెచ్చరించారు.

ప్రధాని గంటంబావుసేపు వివిధ విషయాలకు జవాబిస్తూ చేసిన ప్రసంగానంతరం సభ రాష్ట్రపతికి ధన్యవాదాలు తెలిపే తీర్మానాన్ని హర్షధ్వానాలతో ఆమోదించింది. అంతకు ముందు ప్రతిపక్షాల నాయకులు అడిగిన 120 ప్రశ్నలకు సవరణలను సభ తిరస్కరించింది. వీటిలో చాలభాగం కమ్యూనిస్టు పార్టీకి చెందిన శ్రీ భూపేష్ గుప్త అడిగినవే.

ప్రధానమంత్రి ఇంటా బయటా ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు పునర్నిర్వచిస్తూ ఇట్లా అన్నారు : మనదేశరక్షణకు మనం మన బలంపైనే ఆధారపడాలి. మిత్రరాజ్యాలు చేసే సకలసహాయం స్వీకరిస్తూనే వుంటాం. అంతేగాని పైనికి ఒడంబడికలో చేరటంగానీ, మన రక్షణ బాధ్యతను మరొకరిపై పెట్టటంగానీ యోచిస్తూతాలాకే విడుదం. ఆలోచిస్తే అత్యంతగౌరవాన్ని కోల్పోతాము. ప్రపంచంలోని విమానాలన్నీకూడా ప్రజల వ్యక్తి సంకల్పానికి దీటురావు.

మనకు సహాయం చేస్తున్న దేశాలలో ఏదీ కూడా ఏర్పాటుకూటమిలోనూ చేరరాదన్న మన విధానాన్ని మనం విడనాడాలనిగానీ, మన రక్షణ బాధ్యతను పూర్తిగా తాము వహించాలనిగానీ భావించలేదు.

మన దేశరక్షణకు మనం చేసుకొనే ప్రయత్నానికి కొందరు ప్రతిపాదనలు ఏమీ అడ్డం రావు. వాటిని చైనా అంగీకరిస్తుందా, లేదా అన్నది మనకు అనవసరం. మిత్రరాజ్యాలనుంచి ఎంత సహాయం లభించగలదో అంతా స్వీకరించి మన రక్షణను బలపర్చుకొంటూ వుండాలనే మన సంకల్పం.

చైనా ముప్పును ప్రభుత్వం ఏనాడూ నిర్లక్ష్యం చేయలేదు. పన్నెండు పదమూడేళ్లక్రితం చైనావారు టిబెట్టులోకి వచ్చినరోజునే మన దేశానికి రాగల కొన్ని ప్రమాదాన్ని ప్రభుత్వం గుర్తించింది. అయితే, చైనా ఇంత త్వరలో మన దేశంపై ముట్టడికి దిగుతుందని భావించలేదు.

చైనాలో మనం స్నేహంగా వున్నప్పుడు 'హిందీ చీనీ భాయ్ భాయ్' అంటూ ప్రచారంలోకి వచ్చిన నినాదాన్ని కొందరు అపహసించారు. ఆ వైఖరిని నేను తీవ్రంగా నిరసిస్తున్నాను. ఇతరదేశాల విధానాలు ఏవైనప్పటికీ వాటిలో స్నేహంకోసం ప్రయత్నించటంలో తప్పేమీలేదు. అట్లా ప్రయత్నించటం చాలా అవసరం. అది ఎప్పుడూ కూడా మంచిపనే.

చైనాలో గడచిన పదేండ్లలో జరిగిన సంఘటనల ప్రభావం మనదేశంమీదనే కాదు, యావత్ప్రపంచంమీదా వుంటుంది. ఆ విషయం ప్రపంచమంతా గ్రహించింది.

చైనా విశాలమైన దేశం అవటంవల్లగానీ, అక్కడి జనాభా విస్తారం అవటంవల్లగానీ సచ్చింది కాదని. ఆదేశం అనుసరిస్తున్న సంకుచితధోరణివల్ల అది దూపొందించినట్టి కమ్యూనిజంవల్ల వచ్చింది. ఆదిలో ఆదేశం అమెరికాపై దుమ్మెత్తి పోయటంలో ప్రారంభించింది. ఇప్పుడు ఇతరదేశాలమీదకి, ముఖ్యంగా మనదేశంమీదకి దానిదృష్టి మరలింది. సోవియట్ యూనియన్‌మీదా, తనతో ఏకీభవించిన ఇతర దేశాలమీద

విశాల యూరప్ విపణి ఏర్పాటు

సోషలిస్టు నాయకుల సూచన: సహృదయ వాతావరణంలో చర్చలు

బ్రస్సెల్స్, ఫిబ్రవరి 25 :

ఐరోపా సమష్టి విపణిలో ఐరోపా స్వతంత్ర విపణి రాజ్యాలు ఏడింటికి గూడ స్థానం వుండాలని, అందుకు అనుగుణంగా ఐరోపా సమష్టి విపణిని గురించిన మంతనాలు జరగాలని ఇష్టమే ఐరోపా సోషలిస్టు పక్షాల నాయకులు సమావేశమై తీర్మానించారు.

ఈ సమావేశంలో 13 దేశాలు ఐరోపా రాజ్యాల సోషలిస్టు నాయకులు పాల్గొన్నారు. రెండురోజులపాటు వీరి ఈ సమావేశం జరిగింది. ఇప్పుడు సమిష్టి విపణిలో బ్రిటన్ ప్రవేశాన్ని గురించిన మంతనాలు విఫలం అయినని గనుక ఆటు సమిష్టి విపణి (ఆరు రాజ్యాల తాలూకుది), ఆటు ఐరోపా స్వతంత్ర విపణి (7 రాజ్యాలది) మధ్య వాణిజ్యపోరాటం ప్రారంభంకాదని గూడా ఈ సభలో ఈ నాయకులు తేల్చారు.

బ్రిటిష్ కార్మికపక్షం ప్రతినిధి శ్రీ పాట్రిక్ గోర్డన్‌వాకర్ మాట్లాడుతూ బ్రిటన్ ప్రవేశాన్నిగూర్చి (బ్రస్సెల్స్) మంతనా విఫలమైనందుకు తమపక్షం ఎటువంటి కార్యాన్ని వహించడం లేదని స్పష్టంచేశారు.

ఆ మంతనాలు విఫలమైనందువల్ల ఏర్పడ్డ పరిస్థితినిగూర్చి పరిశీలన జరగడం అవసరమని ఈ 13 రాజ్యాల సోషలిస్టు నాయకులు ఈ రహస్య సమావేశంలో నిశ్చయించారు

విశాల ఐరోపా నిర్మాణాన్నిగూర్చి గూడా చర్చలు జరిగాయిగాని, అట్టి ఐరోపాస్వరూపం ఏమిటో స్పష్టంగా నిర్వచించే సమయం ఇంకా అసన్నం కాలేదని ఈ 13 రాజ్యాల వాయకులు భావించినట్లు తెలుస్తున్నది.

ఆధునిక పరికరాలు :

బళ్లారి స్వర్ణకారుల విజ్ఞప్తి

బళ్లారి, ఫిబ్రవరి 23: స్థానిక స్వర్ణకారుల సంఘంవారు యిటీవల బళ్లారి డిప్యూటీ కమిషనర్‌ను కలుసుకొని, 14 కాట్ల బంగారుతో నగలు చేయడానికి ఆధునిక పరికరాలను పొందడానికి వీలుగా సహకార సంఘాల ఏర్పాటుకు ప్రభుత్వసహాయాన్ని అర్థించారు. బంగారు కంట్రోలు ఉత్తర్వు ఫలితంగా తమకు కలిగిన యిబ్బందులను వివరిస్తూ ఒక విజ్ఞాపన పత్రాన్ని డిప్యూటీ కమిషనర్‌కు సమర్పించుకున్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లోను, కార్యాలాల్లోను తమకు తగిన ఉద్యోగాలను యిప్పించవలసిందిగాను, తమ పిల్లలకు బడిఫీజుల విషయంలో వాయిదాలు యివ్వవలసిందిగాను, సాంకేతిక కళాశాలలు, పాఠశాలల్లో ప్రాధాన్యమివ్వాలని ఆ విజ్ఞాపనలో కోరారు.

స్వర్ణకారుల కష్టాలను ప్రభుత్వానికి తెలియజేస్తానని, వృత్తిపరంగా చేయగలవారికి ప్రభుత్వభూములు కేటాయించ బడుతవని శాసనసభ్యుడు శ్రీ అల్లం కృష్ణ బళ్లారి స్వర్ణకారులకు విజ్ఞప్తిచేశారు. (స్వ. వి.)

సింగరాలి రాణి మృతి

(స్వకీయవిలేఖరి)

వారణాసి, ఫిబ్రవరి 24 : ఇక్కడికి 50 మైళ్ళలోని ప్రతాప్‌గఢ్ సమీపంలో సింగరాలి రాణిని మంగళవారం రాత్రి ఎవరో హత్య చేసినట్లు యిక్కడికి అందిన వార్తలవల్ల తెలుస్తున్నది.

రాణివయస్సు 30 సంవత్సరాలు. ఎంతో చూపరి. వారణాసిలో స్థిరనివాసమేర్పరుచుకొని ఉండేవారు. డ్రైవరు కార్యదర్శితోబాటు మంగళవారం సాయంత్రం రాణి తమ బంగళా నుండి కారులో అక్కడికి 6 మైళ దూరం వెళ్ళారు.

ప్రతాప్‌గఢ్ దగ్గర రాణి కారు నడుపుతుండేవారని కారులో ఎవ్వరూ లేరని, స్టీరింగ్ అదుపు తప్పేసరికి కారుపోయి ఒక గుంటలో పడి రాణి అక్కడి కక్కడే చనిపోయిందని విజయనగరం మహారాజ కుమార్ లెఫ్టినెంట్ కర్నల్ డా॥ విజ్జీ (ఎం. పి.) అభిప్రాయపడుతున్నారు. రాణికివున్న ఒకే ఒక కొడుకు మైనరు అయిన రాకుమారునికి చట్టరీత్యా డా॥ విజ్జీ గార్డియన్.

జిల్లా మేజిస్ట్రేటును అడుగగా, రాణి దేహంపై చాలా గాయాలున్నవని శవపరీక్షవల్ల తేలిందని 302 సెక్షన్ క్రింద హత్య చేసినట్లు కేసు నమోదు చేయబడినదని, దర్యాప్తు జరుగుతున్నదని, యింతవరకు ఎవ్వరినీ అరెస్టు చేయలేదని చెప్పారు.

ప్రతాప్‌గఢ్‌నుండి రాణిశవాన్ని మహారాజ కుమార్ విజ్జీ ఇక్కడకు తెచ్చి దహనసంస్కారాలు జరిపారు.

ఎసోసియేటెడ్ ఎలక్ట్రికల్ ఇన్డస్ట్రీస్ లిమిటెడ్ (బ్రిటన్) చెయిర్మన్ శ్రీ ఎఫ్. ఇ. ఇ టియర్లీ తన సతీమణితో కలిసి ఈ నెల 13 వ తేదీన లండన్‌నుంచి బి. ఓ. ఎ. సి. విమానంలో కలకత్తా వచ్చారు. భారతదేశంలోని అన్ని ఎ. ఇ. ఐ. కార్యాలయాలను ఆయన సందర్శిస్తారు.

కాశ్మీర్‌కు, చైనాతో పాకిస్తాన్ ఒప్పందానికి సంబంధంలేదు

హాంకాంగ్‌లో భుట్టో ప్రకటన: కాంటన్ మీదుగా పెకింగ్‌కు యాత్ర

హాంకాంగ్, ఫిబ్రవరి 25 : చైనా పాకిస్తాన్‌లు ప్రాసుకున్న సరిహద్దుసమాధానం వల్ల కాశ్మీర్ పై భారత పాకిస్తాన్ మంతనాలకు ఎటువంటి ప్రతిబంధకము ఏర్పడదని పాక్ విదేశాంగమంత్రి శ్రీ భుట్టో నేడు ఇచ్చట విశదం చేశారు.

చైనాకుపోతూ పాకిస్తాన్ విదేశాంగమంత్రి శ్రీ భుటో నేడు ఇచ్చటఆగారు. ఇక్కడుండి ఆయన రేపు కాంటన్‌కు బయలుదేరి పోతారు.

ఈ సందర్భంలో పత్రికా విలేకరులతో మాట్లాడుతూ శ్రీ భుట్టో ఇంకా ఇట్లా అన్నారు : "కాశ్మీర్ సమస్యకు, చైనాతో పాకిస్తాన్ చేసుకున్న సరిహద్దు ఒప్పందానికి సంబంధంలేదు. అదివేరు. ఇదివేరు.

"ఈ ఒప్పందంలో పాకిస్తాన్‌కు పూర్తి రక్షణ ఏర్పాట్లు వున్నాయి.

"అంతేగాక ఆగ్నేయాసియా రక్షణ సంధికి ఈ సంధివల్ల ఎటువంటి చేటు వాటిల్లదు."

శ్రీ భుట్టో కాంటన్ నుంచి పెకింగ్ పోతారు. అక్కడ ఆయన ఒక వారంరోజులు వుండవచ్చునని తెలుస్తున్నది.

అంతకుముందు సింగపూర్‌లో పత్రికా విలేకరులతో మాట్లాడుతూ ప్రస్తుతం భారత పాకిస్తాన్‌లమధ్య జరుగుతున్న మంతనాల ఫలితంగా కాశ్మీర్‌లో ఒక కొత్త ప్రభుత్వం ఏర్పడితే, ఆ ప్రభుత్వం చైనాతో ఈ సరిహద్దులనుగూర్చి కొత్త ఒప్పందం ప్రాసుకోవచ్చని, ఇప్పుడు పాకిస్తాన్ ఆక్రమణలోవున్న కాశ్మీర్‌తో చైనా సరిహద్దులనుగూర్చి మాత్రమే ఇప్పటి ఒప్పందం కుదుర్చుకోబడిందని, దానిమీద మార్చి 1 న సంతకాలు జరుగుతాయని శ్రీ భుట్టో తెలియజేశారు.

చైనా రష్యాలు భాయ్ భాయ్?

పెకింగ్ పీపిల్స్ డెయిలీచే ప్రాపదావ్యాసాల ప్రచురణ

పెకింగ్, ఫిబ్రవరి 24 : చైనా కమ్యూనిస్టుపార్టీ అధ్యక్షుడు మావ్‌సీటుంగ్ యిక్కడి సోవియట్ రాయబారి శ్రీ యస్. వి చెర్వోనెంకోతో నిన్న 'సరస సంభాషణలు' జరిపారు.

1963 వ సంవత్సరంలో యీ ఉభయ దేశాల సాంస్కృతిక సహకారానికి సంబంధించిన ఒక ఒడంబడికపై చైనా, సోవియట్ యూనియన్లు ప్రతినిధులు నేడు సంతకాలుగూడ చేశారు.

మావ్, చెర్వోనెంకోల సమావేశాన్నిగురించి నవచైనా వార్తాసంస్థ ఒక ప్రకటనచేస్తూ, సోవియట్ రాయబారిని 'కామ్రేడ్' (సోదరుడు) చెర్వోనెంకోగా సంబోధించింది.

ప్రధాని చౌ-ఎన్-లై, రివిజిక్ అధ్యక్షుడు లీషావోలుగూడా యీ సమావేశానికి హాజరైనారు.

ఇక మాస్కోలో సోవియట్ విదేశాంగమంత్రి ఆండ్రీ గ్రోమికో చైనా రాయబారి శ్రీ సాడ్ జూలీ గౌరవార్థం విందు చేశారు. 'అర్థవంతమైన, సుస్నేహపూర్వకమైన వాతావరణంలో యీ విందు జరిగినట్లు సోవియట్ వార్తాసంస్థ టాస్ ప్రకటించింది.

సోవియట్ పార్టీ పత్రిక ప్రావదా, ఫిబ్రవరి 10 న వ్రాసిన సంపాదకీయ వ్యాసాన్ని చైనా కమ్యూనిస్టుపార్టీ పత్రిక పీపుల్స్ డెయిలీ పూర్తిగా ప్రకటించింది.

సోవియట్ సిద్ధాంత విషయకమైన ప్రకటనలను పీపుల్స్ డెయిలీ యిట్లా వెలువగా ప్రకటించటం యిదే నాల్గవసారి, ఈ పత్రిక సోవియట్ ప్రకటనలను యింతకుముందు కొంతకాలంగా ప్రకటించటంలేదు.

శ్రీ వేణుగోపాలస్వామి

ఒంగోలు, ఫిబ్రవరి 23 : ఒంగోలు తాలూకా, చిర్రుపుప్పలపాడు గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ వేణుగోపాలస్వామి ఆలయానికి రిటైర్డు పోలీసు సూపరింటెండెంట్ శ్రీ దామరాజు వేంకటేశ్వరరావు శంకుస్థాపన చేశారు. (స్వ. వి.)

కృష్ణాజిల్లా కాంగ్రెసు వ్యవహారాలు

శ్రీ భార్గవ సూచనల దోరణి

బందరు, ఫిబ్రవరి 25: కృష్ణాజిల్లా కాంగ్రెసు సంఘానికి ప్రస్తుతంవున్న ఉపాధ్యక్షులు శ్రీ మరుపిల్ల చిట్టిని అధ్యక్షులుగా (శ్రీ ఎం. ఆర్. అప్పారావు స్థానే) వుంచాలని, ఇప్పటి కార్యదర్శిని ఆ పదవినుంచి తప్పించి, రెండేళ్ళపాటు కాంగ్రెసునుంచి తొలగించాలని కృష్ణాజిల్లా కాంగ్రెసు వ్యవహారాలను దర్యాప్తుచేసిన భార్గవ తన నివేదికలో కేంద్ర కాంగ్రెసు కార్యాలయానికి సూచించినట్లు తెలుస్తున్నది. పోతే జిల్లా కాంగ్రెసు కార్యవర్గాన్ని మార్పు చేయనవసరం లేదనీకూడా ఆయన సిఫారసు చేశారట. జిల్లా కాంగ్రెసు కార్యవర్గంలో 19 మంది సభ్యులు వుండాలి. కాని 18 మందితో అది నడుస్తున్నది. ఈ ప్రకారం కార్యవర్గం మారుకనప్పటికి జిల్లాకాంగ్రెసు అధ్యక్షులు ప్రదేశ్‌కాంగ్రెసు అధ్యక్షులు, తొలగించబడే, కార్యదర్శి, శాసన సభ్యత్వాలు పోయిన ఇద్దరు, మొత్తం ఏడుసీట్లు కార్యవర్గంలో కాలీ రాగలవని, వానికి కొత్తవారిని బహు శాయువకులను నియమించ వచ్చునని చెప్పుకుంటున్నారు.

ఇప్పటి ఉపాధ్యక్షులను అధ్యక్షులుగా చేయాలన్న సూచన కొందరికి నచ్చలేదు పోతే కాలికాగల కార్యవర్గంలో స్థానాలకు కింది వారిపేర్లు వినవస్తున్నాయి.

శ్రీయుతులు కాకాని వెంకటరత్నం, తటవర్తి కృష్ణరావు, గుమ్మడి వీరయ్య, దగ్గుమిల్లి, మగుసూధనరావు లేక నాయుడు నాగేశ్వరరావు, హరిజన మండలి పి. వి. రత్నం గాని లేక పెంటాకన్నయ్య, బాదర్వాడ సుబ్బరాజు లేక బూరగడ్డ నిరంజనరావు, గోర్రపాటి వెంకటసుబ్బయ్యగారు.

ఉక్కు ఇనుము కొరత పరిష్కారం

భారీ పరిశ్రమల మంత్రి వివరణ

ఉజ్జయిని, ఫిబ్రవరి 24: రక్షణ అవసరాలకోసం ఇనుము ఉక్కులను మళ్ళించినందువల్ల అసరకుండ సరాఫరా విషయంలో ఏర్పడిన కొరతను పరిష్కరించడానికి కేంద్ర ప్రభుత్వం అసవరమైన అన్ని చర్యలను అవలంబిస్తున్నదని భారీ పరిశ్రమల మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నేడు ఇచ్చట వెల్లడించారు.

అంతేగాక పరిశ్రమకు అవసరమైన ముడిపదార్థాలను సమకూర్చడం విషయమై గూడా కేంద్రప్రభుత్వం చేయవలసినదంతా జేస్తున్నట్లు ఆయన సెలవిచ్చారు.

ఉజ్జయినిలో సహకార పారిశ్రామికవాడకు ప్రారంభోత్సవంచేస్తూ దేశంలో పరిశ్రమల స్థాపనకు అనువైన వాతావరణాన్ని సృష్టించడానికి వీలుగా ప్రతి జిల్లాలోను ఒక పారిశ్రామికవాడ చొప్పున ఏర్పాటుచేయడం ప్రభుత్వ విధానంగా ఆయన తెలియజెప్పారు.

యుగోస్లావియా సహకారంతో గొట్టపు బావుల నిర్మాణం

కలకత్తా, ఫిబ్రవరి 24 : యుగోస్లావియా సహాయంతో కొత్తరకం గొట్టపుబావుల నిర్మాణానికి నేడు పశ్చిమబెంగాలులోని 24 పరగణాల జిల్లాలో 'ఉరల' అనేచోట రాష్ట్ర పబ్లిక్‌వర్క్సు మంత్రి శ్రీ కె. ఎస్. దాస్‌గుప్తా ప్రారంభోత్సవం చేశారు. ఈ బావులు ఒక్కొక్కటి రు. 90 వేల ఖర్చుతో నిర్మిస్తున్నారు. ఒక్కొక్కదాని గంటకు 35-40 వేల గాలన్ల నీటిని ఇస్తుంది.

తూ. గో. జిల్లా ప్రజారోగ్య శాఖ ఉద్యోగుల యూనియన్

గుంటూరు, ఫిబ్రవరి 19: అఖిల ప్రజారోగ్య శాఖోద్యోగుల యూనియన్, జిల్లా విభాగంవారు గత మాసాంతంలో కాకినాడలో సమావేశమై 1963-64 సంవత్సరానికి క్రింది వారిలో కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. గౌరవులు: డి. వి. కృష్ణారావు (అధ్యక్షుడు), మొహమ్మద్‌గౌస్ (ఉపాధ్యక్షుడు), పి. సత్యనారాయణ (కార్యదర్శి), వి. ఎల్. నారాయణ (కోశాధికారి).

విజయవాడ రైఫుల్ శిక్షణ కేంద్రానికు మంచిరోజుండు

సకమంగా సప్లయ్‌చేయాలని శ్రీ జి. ఎస్. రాజు విజ్ఞప్తి : మొదటిజట్టు కేడెటుకు సర్టిఫికెట్టు ప్రదానం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, ఫిబ్రవరి 25 : స్థానిక రైఫుల్ శిక్షణ కేంద్రం నిర్వహణ కొనసాగేట్లు చూచేందుకు ఈ శిక్షణ కేంద్రానికిస్థిరమంగా నుండుగుండు సరఫరా చేయడం ద్వారా ప్రభుత్వం చర్యతీసుకోవాలి అని శిక్షణ కేంద్రం కార్యదర్శి, శాసనసభ్యులు ఉపాధ్యక్షులుఅయిన శ్రీ జి. ఎస్. రాజు విజ్ఞప్తిచేశారు.

ఈ రైఫుల్ శిక్షణకేంద్రంలో మూడు వారాలపాటు సార్జంట్ మేజర్ ఐ. సికరబాస్ ఆయన సహచరుల క్రింద శిక్షణ పొందిన మొదటి జట్టు కేడెట్లకు నిన్న సాయంత్రం సర్టిఫికేటు, బహుమతులను శ్రీ జి. ఎస్. రాజు భార్య శ్రీమతి జి. సుదర్శనమ్మ ప్రదానం చేశారు. ఈ కేడెట్లలో 39 మంది స్త్రీలు, 102 మంది పురుషులు వున్నారు. కేడెట్లందరు నివ్వాసం గూర్చి గొప్పగా పెరేడ్ చేశారు.

ఈ సందర్భంగా జరిగిన బహిరంగ సభలో పెనమలూరు, విజయవాడ రైఫుల్ కేంద్రాల పునరుద్ధరించడంలో అత్యంతశ్రద్ధ చూపినందుకు పోలీసు సూపరింటెండెంట్ శ్రీ కె. రామకృష్ణయ్యగారికి శ్రీ ఎస్. రాజు కృతజ్ఞతను వెల్లడించారు. సభకు కలెక్టరు శ్రీ ఎస్. ఎ. కరీమ్ అధ్యక్షత వహించారు. శిక్షణ పొందిన కేడెట్లను అభినందిస్తూ, అధికారులు, అధికారేతరులు, ప్రజలమధ్య సహకారంద్వారా మంచి ఫలితాలను పొందవచ్చని కలెక్టరు చెప్పారు.

స్త్రీలలో కుమారి ఎస్. పరిపూర్ణ సహా ఇంటర్ షూటింగ్, ఉత్తమ కేడెట్‌గాను, గందిదేవి కృష్ణాబాయి, పరేడ్‌ఫాన్ శారద—ద్వితీయ, తృతీయ కేడెట్లుగాను బహుమతులు పొందారు. రైఫిల్ షూటింగ్‌లో కుమారి ఎస్. ఇరాఖిన్‌మెకోడెమన్ ప్రథమ బహుమతి, కుమారి చలసాని సుజాత ద్వితీయ బహుమతిని గెల్చుకున్నారు.

పురుషులలో శ్రీ అబ్బూరి సీతారామరావు శ్రీ ఎన్. ప్రభాకరేశ్వరరావు, శ్రీ పి. ఫిలిప్ ఉత్తమ కేడెట్లుగా ప్రకటించారు. షూటింగ్‌లో టిఎస్ సాబమూరి ప్రథముడుగాను, శ్రీ అబ్బూరి సీతారామరావు ద్వితీయునిగాను ప్రకటించారు. వీరికి బహుమతులు ప్రధానం చేయబడినవి. డా. పి. రామకృష్ణారావు వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది.

పరీక్షాశాలనుంచి హిందీరద్దు: మద్రాసు పండితుల పరిఘటన

రాష్ట్రాలపై వత్తిడితేవాలని కేంద్రానికి అభ్యర్థన

మదురై, ఫిబ్రవరి 24 : యస్. యస్. యల్. సి. పబ్లిక్ పరీక్షలకు నిర్ణయించిన సబ్జక్టుల జాబితానుంచి హిందీ రద్దుచేస్తూ మదరాస్ ప్రభుత్వం జారీచేసిన ఉత్తరువు, భాష విషయంలో ప్రభుత్వం అనుసరిస్తున్న విధానానికి అనుగుణంగా లేదన్న అభిప్రాయాన్ని మదురై రామ్నాడ్ జిల్లాల హిందీ పండితులు నేడిక్కడ సమావేశమై ప్రకటించారు. కాబట్టి యీ ఉత్తరువును తక్షణం ఉపసంహరించాలని వారు కోరారు.

వచ్చే విద్యాసంవత్సరంనుంచి ప్రభుత్వం ప్రవేశపెట్టదలచిన నూతన విద్యాపథకంలో హిందీని ఒక పరీక్షాంశంగా (సబ్జక్టు) చేయాలని సమావేశం కోరింది.

హిందీ మాతృభాషగా గల రాష్ట్రాల్లో ముఖ్యంగా దక్షిణాదిన హిందీ శీఘ్రంగా వ్యాపించేందుకు తోడ్పడే ఆలోచనా రాష్ట్రప్రభుత్వాలకు తాము ఉత్తరువులు జారీచేయవలసినదిగా కేంద్రప్రభుత్వాన్ని అర్థించాలని హిందీపండితుల సమావేశం తీర్మానించింది.

ఐచ్ఛికభాష (ఆప్షనల్)గా పరిగణించకుండా హిందీ అధ్యయనానికి ప్రాముఖ్యత యిచ్చేటట్లు మద్రాస్ ప్రభుత్వంపై వత్తిడి తీసుకొనవలసినదిగా గూడా యీ సమావేశం కేంద్రాన్ని కోరింది.

దేశవ్యాప్తంగా త్రిభాషాసూత్రం ఆచరణకు పొలభ్యం కల్పించేందుకు అనువుగా ఉత్తరరాష్ట్రాలు, తమ విద్యాసంస్థల్లో దక్షిణాది భాషల బోధనకు ఏర్పాటు చేయాలని సూచించింది.

సెకండరీ పాఠశాలల్లో ఇంగ్లీషు బోధన భాషగల తరగతులను హెచ్చుగా ప్రారంభించాలని మదరాస్ ప్రభుత్వం నిర్ణయించినందుకు యీ సభ వివారం వ్యక్తం చేసింది.

మదరాస్ శాసన ఎరిషత్ సభ్యుడు శ్రీ యం. రాజాఆచ్యార్ అధ్యక్షత వహించిన యీ మహాసభకు తమిళ అరసు కజగం నాయకుడు శ్రీ యం. పి. శివజ్ఞానగ్రామణి ప్రారంభోత్సవం జరిపారు.

సింగరేణి కార్మికుల సమ్మె

కార్మికశాఖ మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25 : బర్మాలో బ్యాంకుల జాతీయీకరణం గురించి, పూర్తి సమాచారం సేకరించిన తర్వాత, రెండు రోజులలో ఆర్థికమంత్రి మొరార్జీ దేశాయ్ ఒక ప్రకటన చేయగలరని ప్రధాని నెహ్రూ నేడు లోక్‌సభలో తెలిపారు. ప్రధాని ఈ సంగతి వెల్లడించినప్పుడు శ్రీ మొరార్జీ సభలోలేరు.

వేములవాడ వద్ద పంటనష్టాలు

తెలంగాణా మిగులు 1963-64 లో నిర్మాణం

హైదరాబాదు, ఫిబ్రవరి 25. మూలవాగు మీద 1/2, మైలులోను, వేములవాడకు వెళ్ళే రోడు 2/1 మైలు వద్ద రు 7.50 లక్షల ఖర్చుతో రెండు వంతెనల నిర్మాణమును 1961 లో ప్రభుత్వము మంజూరు చేసినట్లు భవనాలు రహదారుల శాఖామంత్రి శ్రీ మీర్ అహమ్మద్ అలీ ఖాన్ నేడు శాసనసభలో చెప్పారు.

అయితే ధనాభావము వలన ఈ పథకము అమలు జరుగలేదనీ శ్రీ పి. రామచంద్రారెడ్డి సావధాన ప్రశ్నకు సమాధానము ఇస్తూమంత్రి తెలియజేశారు. 1963-64 1964-65 లలో తెలంగాణా ప్రాంతీయ పథకం నిధిలో అమలు ఒప్పాని సిఫారసు చేయబడిందన్నారు.

వేములవాడ దేవాలయమును అగర్వాల్ ఫౌండేషన్లో రోడ్డుతో కలుపుతూ రోడ్డు నిర్మించాలని దేవస్థానము సంఘం కోరినట్లు గూడా మంత్రి తెలియజేశారు.

హైదరాబాదు వార్తలు :

అంతరరాష్ట్ర మోటారు వాహనాలపై పన్ను

మద్రాస్ సూచనకు ఆంధ్రప్రభుత్వం అంగీకారం

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 25: ప్రయాణీకులు, సరుకు నిమిత్తపన్ను చట్టము క్రింద కొంతదూరం ఆంధ్రప్రదేశ్‌లో, కొంతదూరం మద్రాస్ రాష్ట్రంలో తిరిగే అంతర రాష్ట్ర మార్గాలలో తిరిగే మోటారు వాహనముల నుండి పన్నులు, మోటారు వాహనాల పన్ను పథకే వాహనం రిజిస్టరు అయిన రాష్ట్రమే వసూలు చేయాలని మద్రాస్ ప్రభుత్వం చేసిన సూచనను అంగీకరించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమువారు నిశ్చయించారు. ఈ నిర్ణయం 1963 జనవరి 1 నుండి అమల్లో పెట్టబడుతుంది.

పంచాయతీ అధ్యక్షుని తొలగింపు

శ్రీ గిడ్డి వెంకట్రాయుడును తెనాలి తాలూకా కొలకలూరు పంచాయతీ అధ్యక్షపదవి నుండి తొలగించాలని తెనాలి రెవిన్యూ డివిజనల్ ఆఫీసరు వుత్తర్వు చేశారు.

పంచాయతీ రద్దు

గుంటూరుజిల్లా, రేపల్లె తాలూకా నగరం పంచాయతీని 1963 మార్చి 15 నుండి చేసి జూన్ 15 వ పునర్నిర్మించాలని జిల్లా కలెక్టరు ఆదేశించారు.

బస్సులో నిలుచుని ప్రయాణానికి అనుమతి

తెలంగాణాలో వలెనే ఆంధ్ర ప్రాంతములో కూడా బస్సులలో ప్రయాణీకులను నిల్చుని ప్రయాణము చేయ నీయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమువారు నిశ్చయించారు.

యన్. సి. సి. విన్యాసం

ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ఫిబ్రవరి 27 వ తేదీ సా. 5 గంటలకు సికింద్రాబాద్ జేన్‌కోర్స్‌దగ్గర యన్. సి. సి. కవాత్‌ను పరిశీలిస్తారు.

డా॥ బి. ఆర్. మెహ్రాకు అమెరికా గౌరవం

అమెరికాలో దంతవైద్యులమండలి, ఆంధ్రప్రదేశ్‌లో దంతవైద్యమునకు చేసినసేవకు అభినందనసూచకముగా డా॥ బి. ఆర్. మెహ్రాకు 'ఫెలోషిప్' ఇచ్చి గౌరవించారు.

శ్రీకాకుళంజిల్లానుండి రక్షణనిధి

రక్షణనిధి వసూలులో శ్రీకాకుళముజిల్లా కోటా 20 లక్షలకు మించింది. ఫిబ్రవరి 2 వ కు నగదు రు20,08,238లు, బంగారు 2009 గ్రాములు లభించింది. రక్షణ సర్టిఫికెట్లలో రు 82,095లు, బంగారం బాండ్లలో రు 3469 పెట్టుబడి వుంది.

రిజిస్ట్రేషన్ మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి 21 నుండి 24 వరకు కరీంనగర్‌జిల్లాలో పర్యటించినప్పుడు వారికి రక్షణ నిధికింద తిరుపుకు రు 1,90,000 సమర్పించారు. దీనితో జిల్లా నుండి మొత్తం వసూలు రు17,29,507లు అయింది.

టి. ఎస్. ఎస్. యల్. సి సెకండరీ గ్రేడు పరీక్షలు

టి. ఎస్ ఎస్ యల్. సి కండరీ గ్రేడు (1 సంవత్సరము) పరీక్షలు 1963 జూన్ 26 నుండి జరుగుతాయి. పరీక్షకు హాజరు కాదలచినవారు దరఖాస్తులను మార్చి 20 లోగా ప్రభుత్వ పరీక్షల కమిషనర్‌కు అందేట్లు పంపాలి. అపరాధ రుసుము రు 1 చెల్లించి సంపుకోనుటకు ఏప్రిల్ 1 వరకు వ్యవధి ఇచ్చారు.

హెడన్‌సా

మూలవ్యాధుల నుండి త్వరితగతిని నిరపాయముగ నివారణ కలిగిస్తుంది

హెడన్‌సాలో పురుషాంగము పోగొట్ట మందురేవి లేవు—బట్టలకు మరకకాదు.

DZ-1285 TG

మిలమిలమెరుస్తూ మృదువుగా జారే

ఐరిస్ సిరాలు

రిసర్చి కెమికల్ లేబొరేటరీస్,

బెంగుళూరు-12 : మద్రాసు-20

తెల్లని మచ్చలు

మా యొక్క అమితశక్తియు & గొప్పవలము నొసంగు డాగ్‌స్టోఫా బుట్ వాడిన కొద్ది రోజులలోనే తెల్లనిమచ్చలు పోగొట్టి మామూలు చర్మపురంగుకు మార్చగలదు. ఒకసారి ప్రయత్నింపుడు. వెల రు. 10.

SHRI GIRJA PHARMACY 193
P. O. Katrisarai (Gaya)

చిత్రలేఖన నేర్చుకొని చిత్రకారుడు కాదలచినచో మీరు

సుమారు 400 బొమ్మలతోను, అవసరమైన పాఠములతోను, యున్న "డ్రాయింగ్ & పెయింటింగ్" పుస్తకము ద్వారా ఫ్రీహాండ్ డ్రాయింగ్, స్టెన్సిల్స్, స్టెన్‌బోర్డులు తయారుచేయుట, నేర్చుకొని, నేర్చుగల డ్రాయింగ్‌మాస్టర్, డ్రాఫ్ట్స్‌మెన్, పెయింటర్, డిస్టెనర్ వగైరా పనులు చేయుటం, చక్కగా నేర్చుకొనండి. వెల రు. 6/- పోస్టేజి రు. 1-25 అదనం.

EVEREST TRADERS (S 16)
Ganj, P.O. Aonla (Bareilly)

'అనాసిన్' నొప్పి నివారణకు చాలా మంచిది

ఎందుకనగా అది నాలుగువిధాల చర్యజరుపును

నొప్పిని పోగొట్టును

జ్వరమును తగ్గించును

నరములను శమనపరచును

శిరస్సును తొలిగించును

మందులతో గూడియున్న అనాసిన్ అధిక బొట్టిన శక్తిని సమకూర్చుతుంది మరియు అది అన్ని విధములైన నొప్పులకు చాలా మంచిది... తల నొప్పులు, జలుబులు, పన్ను నొప్పి, వొళ్లు నొప్పులు అనాసిన్ జ్వరమును తగ్గించుతుంది కూడా, నరముల పోట్లను శమన పరచి, శిరస్సమును పోగొట్టుతుంది. జ్ఞాపకముంచు కోండి, రెండు బిళ్లలు అనాసిన్ అత్యుత్తమ నొప్పి నివారిణి.

2 బిళ్లలు ధర 18 నయా పైసలు మాత్రమే

Registered Users GEOFFREY MANNERS & CO. LTD.

ఆసియాపై ఆధిపత్యంకోసమే భారత్‌పై చైనా దురాక్రమణ

దేశరక్షణచట్టాన్ని సమర్థించాలని కాంగ్రెసు కార్యకర్తలకు ముఖ్యమంత్రి శ్రీ రెడ్డి హితవు

(స్వకీయ విలేఖరి)

ఖమ్మం, ఫిబ్రవరి 25: ఆసియాపై ఆధిపత్యం వహించాలన్న దురాశే భారత్‌పై చైనా దురాక్రమణ జరుపడానికి కారణం. భారత్‌ను లొంగదీసి ఆసియాపై ఆధిపత్యం వహిస్తే, అది ప్రపంచాధిపత్యానికదోహదమవుతుందని చైనా దురాలోచన. అని ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవ రెడ్డి మొన్న యిక్కడ కాంగ్రెసు కార్యకర్తల సభలో చెప్పారు.

ముఖ్యమంత్రి యింకా యిలా అన్నారు :- చైనాతో దీర్ఘకాల పోరాటానికి మనం సన్నద్ధంకావాలి. మన కెలాంటి దురాక్రమణోద్దేశాలు లేవు. కాంగ్రెసుద్వారా భారత్ సాధించిన స్వాతంత్ర్యాన్ని ఏమైనా సరే పరిరక్షించుకోవాలి. పరిపాడ్డున ఎక్కడైనా ఏ క్షణానైనా చైనా దాడిచేయవచ్చు. కొందరు వూహించినట్లు మూడు నెలలు మాత్రమేగాకుండా చైనాతోటి దీర్ఘకాల పోరాటం మనకు మూడు ఏండ్ల వరకు వుండవచ్చు. రష్యాలో సహా చాలాదేశాలు సహాయంచేస్తున్నాయి. కాని స్వయంరక్షణకు మనంకూడా కృషిచేయాలి. ఆంధ్రప్రదేశ్‌లో రక్షణనిధికి సుమారు రు 4 కోట్లు, సహాయం అయినది. ఈ మొత్తమే చాలదు; సైనికశాఖ క్రింద ఇప్పటికే చాలా ఖర్చు. గనుక అధికోత్పత్తి అవసరము.

రక్షణ విధానాన్ని కమ్యూనిస్టుపార్టీ బలపరుస్తున్నది. ప్రభుసంస్థయొక్క సహకారాన్ని పొందడానికి కాంగ్రెసు కార్యకర్తలు తీవ్రంగా కృషిచేయాలి. కాంగ్రెసు కార్యకలాపాలలోను, ప్రజాస్వామ్యంలోను విశ్వాసాన్ని పెల్లడిచ్చి, కార్యకర్తలు రక్షణ చట్టాన్ని బలపరచాలి. ఆంధ్రప్రదేశ్‌లో శాంతిభద్రతల పరిస్థితి తృప్తికరంగా వున్నది. ఖమ్మంజిల్లాలో రక్షణనిధి వసూళ్ళు ప్రోత్సాహకరంగా వున్నవి."

సింగరేణి బొగ్గుగనుల వారు రక్షణనిధికి గాను ముఖ్యమంత్రికి రు 2 లక్షలు సమర్పించారు.

ఎరువుల ఫాక్టరీ అభివృద్ధిని, కిన్నెర సోమసాని ప్రాజెక్టును, భద్రాచలంరోడ్డు బ్రిడ్జిని ముఖ్యమంత్రి శ్రీ ఎన్. సంజీవరెడ్డి సందర్శించారు.

సమావేశానికి జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నీలం సిద్ధారెడ్డి అధ్యక్షత వహించారు. జిల్లాపరిషత్ అధ్యక్షుడు శ్రీ జలగం వెంగళరావు దేశ రక్షణ కార్యకలాపాలను వివరించారు. శ్రీ హీరాలాల్ మోరియా వందన సమర్పణతో సభ ముగిసింది. కుమారి భారతి, స్వయంగా తాను అల్లిన ఆంధ్రప్రదేశ్ పటాన్ని ముఖ్యమంత్రికి బహూకరించారు. దానిని వేలంవేయగా రు 200 కు పాడుకొని త్యాగానికి జ్ఞాపకము చేస్తూ నేవున్నాము."

స్వర్ణ వెంకయ్య (కమ్యూ): భారతప్రభుత్వము రక్షణ విషయాన్ని ఎప్పుడు ప్రారంభించారు.

మంత్రి: కొన్ని సంవత్సరాల క్రితము రు 24 నేలు పంపాము. భారత ప్రభుత్వము సవరించిన అంచనాలుపంపి మరో రు 6000 లు పంపనున్నారు. రెండు సంవత్సరాల క్రిందట ఈ మొత్తాన్ని పంపాము.

గోవిందరావు (కమ్యూ): ఇల్లాంటి క్రాసింగ్‌లు రాష్ట్రంలో ఎన్ని వున్నాయి?

మంత్రి: సమాధానం ఇచ్చేందుకు వ్యవధి కావాలి.

వావిలాల గోపాలకృష్ణయ్య (స్వ): గేటు వద్దవుండే సిబ్బందిని రాష్ట్రప్రభుత్వము భరించాలని భారత ప్రభుత్వము తెలిపారా?

మంత్రి: కేంద్రప్రభుత్వము అల్లాంటి నిబంధన ఏమీ పెట్టలేదు.

సభాపతి: భారత ప్రభుత్వానికి చివరి జ్ఞాపికపంపి ఎన్నాళ్ళు అయింది.

మంత్రి: గత ఫిబ్రవరిలోపంపి వున్నామండి.

భద్రాచలం రోడ్డువద్ద అండర్ బ్రిడ్జి

కొత్తగూడెంలో భద్రాచలంరోడ్డు రైల్వే స్టేషన్‌వద్ద అండర్‌బ్రిడ్జి నిర్మించాలని కోరుతూ సింగరేణి గని కార్మికులనుండి ప్రభుత్వానికి విన్నపము అందినట్లు సుంత్రి మీర్ అహమ్మదలీఖాన్ నేడు శ్రీ పి. సత్యనారాయణకు తెలియజేశారు. మంచిరోజులు వచ్చేవరకు ఈ నిర్మాణమును ఆపుచేయాలని నిశ్చయించినట్లు తెలియజేశారు.

శ్రీ సత్యనారాయణ: కొత్తగూడెం ప్రధానమైన పారిశ్రామిక కేంద్రం. పట్టణములో కొత్తపరిశ్రమలు అనేకము ఏర్పడుతున్నాయి. అందువలన ప్రభుత్వము పునరాలోచనచేసి పని మంజూరు చేస్తారా?

మంత్రి: ఈ నిర్మాణమునకు రు 3.5 లక్షలు ఖర్చు అవుతుందని అంచనా. ప్రస్తుత ఆర్థిక పరిస్థితిని బట్టి తృతీయ ప్రణాళికాలంలో ఈ నిర్మాణము జరిగే అవకాశము కనబడటలేదు.

చేర రోడ్లను రాష్ట్ర ప్రభుత్వము వేసే పథకములో చలెనను నిర్మించుటకు మధ్యరైల్వే అధికారులు అంగీకరించినట్లు శ్రీ సత్యనారాయణ ప్రశ్నకు మంత్రి సమాధానము ఇచ్చారు.

గోవిందరావు: అప్రోచ్ రోడ్డులు వేయడానికి అంగీకరించి మునిసిపాలిటీలు వున్న పట్టణాల్లో వంతెనల నిర్మాణము విషయములో కేంద్రానికి నెచ్చ చెవుతారా?

మంత్రి: అల్లాగే నండి.

శ్రీ కె. యల్. నరసింహారావు: చేర రోడ్డును, అండర్ బ్రిడ్జిని నిర్మించవలసిందిగా సింగరేణి కాలవల అధికారులను రాష్ట్ర ప్రభుత్వము ఎందుకు కోరగూడదు. పనివారికి, పట్టణానికి సౌకర్యాలను కల్పించవలసిన బాధ్యత కొంత వారిపైనగూడా వుంది.

మంత్రి: రాష్ట్ర ప్రభుత్వం అడగటము, కొత్తగూడెంలో అల్లాంటి వంతెన అవసరం లేదని వారు చెప్పడము జరిగింది.

రివిన్యూ శాఖలో కాపీయిస్టులు

రివిన్యూమంత్రి శ్రీ యస్. రామచంద్రారెడ్డి నేడు శాసనసభలో రాష్ట్రంలోని రివిన్యూశాఖ క్రింద 130 మంది కాపీయిస్టులున్నట్లు అందులో 6 గురు అప్పుడప్పుడు వచ్చి పనిచేసేవారని శ్రీ డి. రాములుకు తెలియజేశారు.

ఆంధ్రప్రాంతములో కాపీయిస్టులకు నెలకు రు 12 నుంచి రు 15 వరకు జీతం రు 30 కరవుభత్యము ఇస్తున్నారని, తెలంగాణాలో నిర్ణీతజీతము లేదని చెప్పారు.

రాష్ట్రంలోని రెండుప్రాంతాల్లో కాపీయిస్టులకు జీతము, కరవుభత్యము ఒకే పద్ధతిలో ఇచ్చే విషయం ప్రభుత్వమువారి పరిశీలనలో వున్నట్లు వెల్లడించారు.

పంచాయతీలకు ప్రభుత్వ ప్రచురణలు

వ్యాయ, సమాచారశాఖలమంత్రి శ్రీ పి.వి. నరసింహారావు శ్రీ అయ్యపురెడ్డి వత్తకు సమాధానము : మూత్ గ్రామ పంచాయతీలకు ఉచితముగా 'ఆంధ్రప్రదేశ్' పత్రికను సప్లయి చేయడములేదని తెలిపారు. అయితే ప్రభుత్వ సమాచారశాఖవారు ప్రచురించే చిన్నపుస్తకాలు కరపత్రాలులాంటి వానిని పంచాయతీలకు, ఇతర సంస్థలకు పంచే నిమిత్తము జిల్లా ప్రజా సంబంధాల ఉద్యోగులకు పంపుతున్నట్లు తెలియజేశారు.

నర్సంపేట పాడి కేంద్రం

వరంగల్లుజిల్లా, నర్సంపేటలో ఏర్పాటు చేసిన పాడి కేంద్రమును రద్దుచేసే ఆలోచన ప్రభుత్వానికి లేదని వ్యవసాయమంత్రి శ్రీ ఎ. బంగారమరెడ్డి నేడు శాసనసభలో శ్రీ ఎ. వెంకటేశ్వరరావుకు తెలియజేశారు.

ఇంగ్లీషు బోధనా గురుకులం

గుంటూరు, ఫిబ్రవరి 23: ఇక్కడికి 6 మైళ్ళలోని నల్లపాడు గ్రామంవద్ద ఆర్. ఏ. ఎం. మిషన్‌వారు భారీఎత్తున ఇంగ్లీషుబోధనా గురుకులాన్ని స్థాపించటానికి పూనుకొని, అందుకు అవసరమైన సమన్వయంగులా సమకూర్చుకొంటున్నారు. ఈ గురుకులానికి సంబంధించిన స్థలాన్ని పరిశీలించేందుకు విద్యామంత్రి శ్రీ పి. వి. జి. రాజు యిటీవల యిక్కడికి వచ్చారు. (స్వ. వి.)

రైలు ప్రమాదాల విచారణ సంఘం

విజయవాడలో 13 గురు ఉద్యోగుల సాక్ష్యం

విజయవాడ, ఫిబ్రవరి 26: రైలుప్రమాదాల విచారణసంఘం నిన్న ఉదయం యిక్కడికివచ్చి, రైళ్ళు నిరపాయంగా నడిచేటట్లు చూచేబాధ్యతగల 13 మంది రైల్వేఉద్యోగుల సాక్ష్యాన్ని స్వీకరించుకున్నారు.

సాక్ష్యమిచ్చే రైల్వే ఉద్యోగులు బాధితులుండి లేదా 13 గురిని విచారణసంఘంవారు ఎన్నుకున్నారు. వీరు ఉద్యోగులు రహస్యంగా సాక్ష్యం సంఘానికి సమర్పించారు.

తరువాత సంఘసభ్యులు బయలుదేరి విజయవాడ రైల్వేయార్డు, క్రిష్ణా బ్రిడ్జి, రెండవ వంతెన నిర్మాణము జరుగుతున్నస్థలాన్ని సందర్శించారు.

హిందీలో కంబరామాయణం

రాజేంద్రప్రసాద్‌కు సమర్పణ

పాట్నా, ఫిబ్రవరి 24: తమిళంలో కంబ మహాకవి రచించిన రామాయణాన్ని హిందీలోకి తర్జుమాచేసి బీహార్ రాష్ట్రభాషా పరిషత్తు వారు ప్రకటించారు. నేడు దానిని వారు డా॥ రాజేంద్రప్రసాద్‌కు అహూకరించారు.

హిందీలోకి ఈ గ్రంథాన్ని ప్రొఫెసర్ ఎన్. జి. రాజగోపాలన్ తర్జుమా చేశారు.

భార్యను చంపానని కోని భర్త ఆత్మహత్య

ఏలూరులో దుస్సంఘటన

(స్వకీయ విలేఖరి)

ఏలూరు, ఫిబ్రవరి 25: ముంగడ సీతారాములు అనే 25 ఏండ్ల వయస్సుకల మంగలి గతరాత్రి, తనభార్య మహాలక్ష్మిని మంగలికత్తితోను, కత్తెరతోను తీవ్రంగా గాయపరచి,అదే కత్తితో తన మెడకోసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలియవచ్చింది.

మహాలక్ష్మిని వెంటనే స్థానిక పెద్దాసుపత్రిలో చేర్పించారు. మహాలక్ష్మి కోలుకుంటున్నది.

మహాలక్ష్మి బాగాకోలుకుంటుందని, బతుకుతుందని భావించబడుతోంది. బతుకుతెరువుకై, సీతారాములు భార్యతో యిక్కడికి వచ్చాడని, పిల్లిద్దరు శ్రీ కాకుళంజిల్లాలోని రాయవలసకు చెందినవారని, సీతారాములకు, ఆయన బావ ఒక క్షౌరశాలలో ఉద్యోగం చూపెట్టాడని తెలుస్తోంది.

నిన్న క్షౌరశాలనుండి యింటికి తిరిగి వచ్చాక రాత్రి 11 గంటలప్పుడు, సీతారాములు భార్య ప్రక్కన కూర్చొని, ఉన్నట్లుండి కత్తి, కత్తెరలతో భార్యను పొడవటం ప్రారంభించాడట. ఇది చూసి మహాలక్ష్మిని హత్య చేస్తున్నాడని అరుస్తూ, ఆమెను రక్షించడానికి సీతారాములు బావ పెరుగెత్తాడట. సీతారాములు, తాను తన భార్యను హత్యచేశానని అనుకొని కత్తితో తన మెడ కోసుకొని చనిపోయాడట.

త్యాగరాజ ఉత్సవాలు

రాజమండ్రి, ఫిబ్రవరి 21: శ్రీ లక్ష్మీగణపతి త్యాగరాజ గానసభవారి అధ్వర్యమున, ప్రతి ఏటా జరుపబడుతూవుండే 'త్యాగరాజ ఉత్సవాలు' యీ నెల 15 న శ్రీ కాకివారి భవనంలో ప్రారంభింపబడినాయి. ఈ హరోత్సవాల ప్రారంభ సభకు శాసనసభ్యుడు శ్రీ పోతుల వీరభద్రరావు అధ్యక్షత వహిస్తూ, సంగీతం యొక్క ప్రభావం మానవుని ఆకర్షించుటలో సేగాక ప్రకృతి దివ్యాభివృద్ధికి, సస్యవృద్ధికి కూడ ఉపయుక్తంగా వున్నదనీ, మానవజీవితానికి వరవడి పెట్టగలదనీ అన్నారు.

ఉత్సవాలు ప్రారంభించిన జిల్లాజడ్జి శ్రీ బండి సీతారామమోహనరావు త్యాజరాజులవారు దైవాంశ సంభూతులనీ, మహాగాయకులు కవియేగాక మహాభక్తులూ సిద్ధులూ నని జోహార్లర్పించారు.

లోక్‌సభ సభ్యులు శ్రీ దాట్ల బలరామరాజు త్యాగరాజ చిత్రపటా విష్కరణ జరిపారు. అంతకుముందు సంఘ కార్యదర్శి శ్రీ కొంపెల్ల పేరయ పోమయాజులు స్వాగతం చెప్పారు. సంఘాధ్యక్షుడు శ్రీ జిల్లా సుబ్బారావు అహూతులకు కృతజ్ఞత తెల్పారు. శ్రీరంప శంకరశాస్త్రి ప్రసంగానంతరం శ్రీ భమిడిపల్లి భీమయ్య వందన అర్పించారు. శ్రీ పిప్పళ్ళ మీరదాసు వాదస్వర మేళనం హృద్యంగా చేశారు. (స్వ.వి.)

నంద్యాల 4 వ తరగతి ప్రభుత్వోద్యోగుల సంఘం

నంద్యాల, ఫిబ్రవరి 21: నంద్యాల డివిజనుకుచెందిన పై సంఘం ద్వితీయ వార్షికోత్సవం యిటీవల శ్రీ జి. వి. శేషఫణి అధ్యక్షతన జరిగినది. హైదరాబాద్‌లో జరిగిన ఆంధ్రప్రదేశ్ 4 వ తరగతి ఉద్యోగుల మహాసభ విశేషాలను కార్యదర్శి శ్రీ జి. సిద్దన్న వివరించారు. తరువాత నూతన సంవత్సర కార్యవర్గానికి క్రిందివారిని ఎన్నుకున్నారు. శ్రీయుతులు మహమ్మద్‌ఖాన్ (అధ్యక్షుడు) జి. నరసింహులు (ఉపాధ్యక్షుడు), జి. సిద్దన్న (కార్యదర్శి), వి. బాలకేశవులు (స. కార్యదర్శి) బి. లక్ష్మయ్య (కోశాధికారి), శ్రీ శేషఫణి శ్రీ మహమ్మద్‌ఖాన్ ప్రసంగించారు.

సహకార సంఘాన్ని ఒకదానిని ఏర్పాటుచేసి దానిద్వారా ఆహార పదార్థాలను సరసమైన ధరలకు అందునట్లు చేయవలసిందిగా ప్రభుత్వాన్ని యీ సంఘం కోరింది. జిల్లా కేంద్రాలకు మంజూరు చేసినట్లే, ఈ ప్రభుత్వోద్యోగుల వినిమయ సహకార సంఘాలను పురపాలక సంఘాలున్న పట్టణాలకు, తాలూకా కేంద్రాలకు కూడా మంజూరుచేసి ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని అర్థిస్తూ తీర్మానించారు. శ్రీ మహమ్మద్‌ఖాన్ వందన సమర్పణతో సభముగిసింది.

రాజస్థాన్‌లో సంయుక్త సోషలిస్టు పక్షం

జైపూర్, ఫిబ్రవరి 24: రాజస్థాన్ విధానసభలో సోషలిస్టు, ప్రజాసోషలిస్టుపార్టీ కలయికతో ఏర్పడ్డ సంయుక్త సోషలిస్టుపక్షం బలాన్ని కొనసాగుతూ ఉండవలసిందేనని రాజస్థాన్ ప్రజాసోషలిస్టుపార్టీ కార్యవర్గం తీర్మానించింది.

శాసనసభలో ప్రశ్నోత్తరాలు :

భువనగిరిలో రైలుగేటు: భద్రాచలంరోడ్డు స్టేషన్ వద్ద అండర్ బ్రిడ్జి నిర్మాణం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 25: నల్గొండ జిల్లా భువనగిరిలో రైలుమార్గమునకు రైల్వే గేటు నిర్మాణములో జాప్యముగూర్చి నేడు శాసనసభలో ప్రశ్నోత్తరాల సమయంలో సభ్యులు ప్రశ్నలవర్షము కురిపించారు.

భవనాలు, రహదార్లశాఖ మంత్రి శ్రీ మీర్ అహమ్మదలీఖాన్ సమాధానములో ఘంటలో ఈ రైల్వేగేటు నిర్మాణము ప్రారంభమవుతుందని భారత ప్రభుత్వమువారు రాష్ట్రప్రభుత్వానికి హామీ ఇచ్చినట్లు తెలియజేశారు.

కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ ఏ. రామచంద్రారెడ్డి పది సంవత్సరాల క్రిందట రాష్ట్రప్రభుత్వము రైల్వే కాసింగ్‌కు రెండోదాన్ని వేసివున్నట్లు తెలియజేశారు. అయినా హామీలు తప్ప వంతెన నిర్మాణము ప్రారంభము కాలేదన్నారు.

శ్రీ అహ్మదలీఖాన్: "ఖర్చులో రాష్ట్రం సగం భరించాలి. ఆ మొత్తాన్ని పంపాము. త్వరలో పని ప్రారంభము కాగలదని ఆశిస్తున్నాము. ఎన్నటికప్పుడు ఈ విషయాన్ని భారతప్రభుత్వానికి జ్ఞాపకము చేస్తూనేవున్నాము."

స్వర్ణ వెంకయ్య (కమ్యూ): భారతప్రభుత్వము రక్షణ విషయాన్ని ఎప్పుడు ప్రారంభించారు.

మంత్రి: కొన్ని సంవత్సరాల క్రితము రు 24 నేలు పంపాము. భారత ప్రభుత్వము సవరించిన అంచనాలుపంపి మరో రు 6000 లు పంపనున్నారు. రెండు సంవత్సరాల క్రిందట ఈ మొత్తాన్ని పంపాము.

గోవిందరావు (కమ్యూ): ఇల్లాంటి క్రాసింగ్‌లు రాష్ట్రంలో ఎన్ని వున్నాయి?

మంత్రి: సమాధానం ఇచ్చేందుకు వ్యవధి కావాలి.

వావిలాల గోపాలకృష్ణయ్య (స్వ): గేటు వద్దవుండే సిబ్బందిని రాష్ట్రప్రభుత్వము భరించాలని భారత ప్రభుత్వము తెలిపారా?

మంత్రి: కేంద్రప్రభుత్వము అల్లాంటి నిబంధన ఏమీ పెట్టలేదు.

సభాపతి: భారత ప్రభుత్వానికి చివరి జ్ఞాపికపంపి ఎన్నాళ్ళు అయింది.

మంత్రి: గత ఫిబ్రవరిలోపంపి వున్నామండి.

భద్రాచలం రోడ్డువద్ద అండర్ బ్రిడ్జి

కొత్తగూడెంలో భద్రాచలంరోడ్డు రైల్వే స్టేషన్‌వద్ద అండర్‌బ్రిడ్జి నిర్మించాలని కోరుతూ సింగరేణి గని కార్మికులనుండి ప్రభుత్వానికి విన్నపము అందినట్లు సుంత్రి మీర్ అహమ్మదలీఖాన్ నేడు శ్రీ పి. సత్యనారాయణకు తెలియజేశారు. మంచిరోజులు వచ్చేవరకు ఈ నిర్మాణమును ఆపుచేయాలని నిశ్చయించినట్లు తెలియజేశారు.

శ్రీ సత్యనారాయణ: కొత్తగూడెం ప్రధానమైన పారిశ్రామిక కేంద్రం. పట్టణములో కొత్తపరిశ్రమలు అనేకము ఏర్పడుతున్నాయి. అందువలన ప్రభుత్వము పునరాలోచనచేసి పని మంజూరు చేస్తారా?

మంత్రి: ఈ నిర్మాణమునకు రు 3.5 లక్షలు ఖర్చు అవుతుందని అంచనా. ప్రస్తుత ఆర్థిక పరిస్థితిని బట్టి తృతీయ ప్రణాళికాలంలో ఈ నిర్మాణము జరిగే అవకాశము కనబడటలేదు.

చేర రోడ్లను రాష్ట్ర ప్రభుత్వము వేసే పథకములో వంతెనను నిర్మించుటకు మధ్యరైల్వే అధికారులు అంగీకరించినట్లు శ్రీ సత్యనారాయణ ప్రశ్నకు మంత్రి సమాధానము ఇచ్చారు.

గోవిందరావు: అప్రోచ్ రోడ్డులు వేయడానికి అంగీకరించి మునిసిపాలిటీలు వున్న పట్టణాల్లో వంతెనల నిర్మాణము విషయములో కేంద్రానికి నెచ్చ చెవుతారా?

మంత్రి: అల్లాగే నండి.

శ్రీ కె. యల్. నరసింహారావు: చేర రోడ్డును, అండర్ బ్రిడ్జిని నిర్మించవలసిందిగా సింగరేణి కాలవల అధికారులను రాష్ట్ర ప్రభుత్వము ఎందుకు కోరగూడదు. పనివారికి, పట్టణానికి సౌకర్యాలను కల్పించవలసిన బాధ్యత కొంత వారిపైనగూడా వుంది.

మంత్రి: రాష్ట్ర ప్రభుత్వం అడగటము, కొత్తగూడెంలో అల్లాంటి వంతెన అవసరం లేదని వారు చెప్పడము జరిగింది.

రివిన్యూ శాఖలో కాపీయిస్టులు

రివిన్యూమంత్రి శ్రీ యస్. రామచంద్రారెడ్డి నేడు శాసనసభలో రాష్ట్రంలోని రివిన్యూశాఖ క్రింద 130 మంది కాపీయిస్టులున్నట్లు అందులో 6 గురు అప్పుడప్పుడు వచ్చి పనిచేసేవారని శ్రీ డి. రాములుకు తెలియజేశారు.

ఆంధ్రప్రాంతములో కాపీయిస్టులకు నెలకు రు 12 నుంచి రు 15 వరకు జీతం రు 30 కరవుభత్యము ఇస్తున్నారని, తెలంగాణాలో నిర్ణీతజీతము లేదని చెప్పారు.

రాష్ట్రంలోని రెండుప్రాంతాల్లో కాపీయిస్టులకు జీతము, కరవుభత్యము ఒకే పద్ధతిలో ఇచ్చే విషయం ప్రభుత్వమువారి పరిశీలనలో వున్నట్లు వెల్లడించారు.

పంచాయతీలకు ప్రభుత్వ ప్రచురణలు

వ్యాయ, సమాచారశాఖలమంత్రి శ్రీ పి.వి. నరసింహారావు శ్రీ అయ్యపురెడ్డి వత్తకు సమాధానము : మూత్ గ్రామ పంచాయతీలకు ఉచితముగా 'ఆంధ్రప్రదేశ్' పత్రికను సప్లయి చేయడములేదని తెలిపారు. అయితే ప్రభుత్వ సమాచారశాఖవారు ప్రచురించే చిన్నపుస్తకాలు కరపత్రాలులాంటి వానిని పంచాయతీలకు, ఇతర సంస్థలకు పంచే నిమిత్తము జిల్లా ప్రజా సంబంధాల ఉద్యోగులకు పంపుతున్నట్లు తెలియజేశారు.

నర్సంపేట పాడి కేంద్రం

వరంగల్లుజిల్లా, నర్సంపేటలో ఏర్పాటు చేసిన పాడి కేంద్రమును రద్దుచేసే ఆలోచన ప్రభుత్వానికి లేదని వ్యవసాయమంత్రి శ్రీ ఎ. బంగారమరెడ్డి నేడు శాసనసభలో శ్రీ ఎ. వెంకటేశ్వరరావుకు తెలియజేశారు.

ఇంగ్లీషు బోధనా గురుకులం

గుంటూరు, ఫిబ్రవరి 23: ఇక్కడికి 6 మైళ్ళలోని నల్లపాడు గ్రామంవద్ద ఆర్. ఏ. ఎం. మిషన్‌వారు భారీఎత్తున ఇంగ్లీషుబోధనా గురుకులాన్ని స్థాపించటానికి పూనుకొని, అందుకు అవసరమైన సమన్వయంగులా సమకూర్చుకొంటున్నారు. ఈ గురుకులానికి సంబంధించిన స్థలాన్ని పరిశీలించేందుకు విద్యామంత్రి శ్రీ పి. వి. జి. రాజు యిటీవల యిక్కడికి వచ్చారు. (స్వ. వి.)

ది స్టేట్ ఛేంబర్ ఆఫ్ పంచాయత్స్

యొక్క "అధికార చిహ్నము" నకు తగుమైన నమూనా కావలెను ఎన్నుకొనబడిన నమూనా పంపినవారికి రు. 100/- రొఖ బహుమతి ఇవ్వబడును

ఇతర వివరములకు :
ఆఫీస్ శక్రటరీ,
ఆఫీస్ ఆఫ్ ది స్టేట్ ఛేంబర్ ఆఫ్ పంచాయత్స్,
5-9-32/3, బషీర్ బాగ్, హైదరాబాద్.





మీరు పూర్తిగా నమ్మదగిన సదరన్ రోడ్‌వేస్ హస్తంలా

మీ సరుకుల రవాణాను సదరన్ రోడ్‌వేస్‌కు అప్పగించి నపుడు మీరు అది మరిచి నిద్రపోవచ్చు. సరుకుల రవాణాలోగల చిరకాలానుభవంతో, నమ్మకానికి, తంచనగా టైము ప్రకారం సరుకుల బట్వాడాకు వరవడి పెట్టిన సదరన్ రోడ్‌వేస్ వారు సమగ్రమైన పార్శిల్ సర్వీసును నిర్వహిస్తున్నారు.

- ప్రత్యేకంగా శిక్షణ పొందిన సిబ్బంది సరుకుల ఎగుమతి, దిగుమతులను నిర్వహిస్తుంది
- స్టేషన్‌నుంచి బయలుదేరే ముందు ప్రతి లారీకి భద్రతకోసం తాళాలు వేయబడగలవు
- ప్రతి లారీకి లాక్‌గ్రాఫ్ అమర్చబడి వున్నందున, ఎక్కువ రక్షణను లేకుండా ఒకే ఒక క్రమమైన పద్ధతిలో అది నడప బడేదన్ను చూడబడుతుంది
- నిర్ణీతమైన వేళలకు అచ్చితంగా లారీలు నడపబడగలవు
- 348 స్టేషన్‌లలో గల్లీ కప్పుడు గం గిడ్డంగులు వున్నందున మీ సరుకులను బట్వాడా చేసేవరకు భద్రంగా వుంచడానికి సౌర్యమౌతుంది
- ప్రతి రోజూ మా లారీలు 50,000 కిలోమీటర్ల దూరంలో ప్రయాణం చేస్తున్నవి

మీ పార్శిల్‌ను పనిపాటను తీసికొని వెళ్లినంత జాగ్రత్తగా రవాణా చేయగలము

రోడ్డుపై మీసరుకును రవాణా చేయండి

సదరన్ రోడ్‌వేస్ ప్రైవేట్ లిమిటెడ్
(టివియస్ సంస్థ)
మధురై

FDS/SR/5 TE

లిప్టన్

LAOJEE

లావోజీ టీ

కమ్మదనమునకు ఎక్కువ దిగుబడికి

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radha Krishna, at The Andhra Patrika Press, 6 & 7 Thambu Chetty Street, Madras-1. Editor: Sambhu Prasad
Phone: Madras 22244 & 21747 Hyderabad : 5703.